# నిజం చెప్పుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | మంగళవారం | 04-11-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:274 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## చేవెళ్ల రోడ్డు ప్రమాదం

రంగారెడ్డి జిల్లాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం రెండు కుటుంబాల్లో అంతులేని విషాదాన్ని నింపింది. ఈ దుర్ఘటనలో వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణానికి చెందిన ముగ్గురు అక్కాచెల్లెళ్లు సహా మొత్తం నలుగురు యువతులు ప్రాణాలు కోల్పోయారు. ఈ వార్త తెలియడంతో తాండూరు పట్టణంలో విషాద ఛాయలు అలముకున్నాయి.




## ఎస్ఎల్‌బీసీ టన్నెల్ విషయంలో
# రాజకీయం తగదు

### టన్నెల్ పూర్తి చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందన్న రేవంత్ రెడ్డి

- టన్నెల్ బోర్ మిషన్‌తో పనులు పూర్తి చేయడం కష్టంగా మారిందని వ్యాఖ్య
- బీఆర్ఎస్ హయాంలో 10 కిలోమీటర్లు కూడా పూర్తి చేయలేకపోయారని విమర్శ
- నాగర్ కర్నూలు జిల్లా మన్నెవారిపల్లెలో పర్యటించిన ముఖ్యమంత్రి
- హెలీ మాగ్నటిక్ సర్వేకు సిద్ధంగా ఉన్న హెలికాప్టర్, ఆధునాతన పరికరాలను పరిశీలించిన ముఖ్యమంత్రి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,నవంబర్3,(నిజం చెప్పుతాం)**

ఎస్ఎల్‌బీసీ టన్నెల్ విషయంలో బీఆర్ఎస్ రాజకీయం చేయడం సరికాదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. నాగర్ కర్నూలు జిల్లా మన్నెవారిపల్లెలో పర్యటించిన ముఖ్యమంత్రి, హెలీ మాగ్నటిక్ సర్వేకు సిద్ధంగా ఉన్న హెలికాప్టర్, ఆధునాతన పరికరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పూర్తి చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని అన్నారు.టన్నెల్ బోర్ మిషన్‌తో పనులు చేయడం కష్టంగా మారిందని అన్నారు. ఈ పనులపై రాజకీయం చేయవద్దని కోరారు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా టన్నెల్ పనులు పూర్తి చేసి తీరుతామని అన్నారు. ప్రాజెక్టు మంజూరు చేసినప్పుడు పనుల అంచనా విలువ రూ. 1,986 కోట్లు అని, రెండు దశాబ్దాల్లో ఎన్నో అవాంతరాలు ఎదురయ్యాయని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడే నాటికి 30 కిలోమీటర్ల టన్నెల్ నిర్మాణం



పూర్తయిందని చెప్పారు.బీఆర్ఎస్ అధికారంలో ఉన్న తొమ్మిదన్నరేళ్లలో 10 కిలోమీటర్ల టన్నెల్ కూడా పూర్తి చేయలేదని విమర్శించారు. పెద్దగా కమీషన్లు రావని ఈ టన్నెల్‌ను పక్కకు పెట్టారని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్‌లో జగన్ ప్రభుత్వం పోతిరెడ్డిపాడును విస్తరిస్తుంటే కేసీఆర్ అప్పుడు చూస్తూ ఊరుకున్నారని ఆరోపించారు. రెండు వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి ఉంటే ఉమ్మడి నల్గొండ జిల్లాకు నీరు అందేదని చెప్పారు. కృష్ణానది మీద చెపట్టిన అన్ని ప్రాజెక్టులను కేసీఆర్ నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు.బీఆర్ఎస్ హయాంలో సాగునీటి ప్రాజెక్టు కాంట్రాక్టర్లకు రూ. 1.86 లక్షల కోట్లు చెల్లించారని, ఆ మొత్తంలో కాళేశ్వరం ప్రాజెక్టుకే రూ. 1.06 లక్షల కోట్లు చెల్లించారని రేవంత్ రెడ్డి చెప్పారు.



## చేవెళ్ల ప్రమాదంపై
# ప్రధాని దిగ్భ్రాంతి

- మృతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియో ప్రకటన
- రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో ఘోర రోడ్డు ప్రమాదం
- ఆర్టీసీ బస్సు, కంకర లారీ ఢీకొని 19 మంది దుర్మరణం

**హైదరాబాద్,నవంబర్3,(నిజం చెప్పుతాం)**

రంగారెడ్డి జిల్లాలో సోమవారం ఉదయం పెను విషాదం చోటుచేసుకుంది. చేవెళ్ల మండలం మీర్జాగూడ సమీపంలో ఆర్టీసీ బస్సు, కంకర లారీ ఢీకొన్న ఘటనలో 19 మంది ప్రయాణికులు దుర్మరణం చెందారు. ఈ ప్రమాదంలో పలువురు తీవ్రంగా గాయపడ్డారు. తాండూరు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు, కంకర లోడుతో వెళుతున్న లారీ ఎదురెదురుగా ఢీకొనడంతో ఈ ఘోర దుర్ఘటన జరిగింది.ఈ ప్రమాద ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదం అత్యంత బాధాకరమని అన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ప్రమాదంలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ మేరకు ప్రధాని మోదీ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా స్పందించారు. ప్రమాద మృతుల కుటుంబాలకు ప్రధానమంత్రి సహాయ నిధి నుంచి రూ. 2 లక్షల చొప్పున ఆర్థిక సాయం ప్రకటించారు.

## రూ. 7,000 కోట్లతో రేర్ ఎర్త్
# రంగంలోకి భారత్

### చైనా ఆధిపత్యానికి చెక్ పెట్టేందుకు కేంద్రం భారీ వ్యూహం



అరుదైన భూమి అయస్కాంతాల (రేర్ ఎర్త్ మ్యాగ్నెట్స్) తయారీ రంగంలో చైనా ఆధిపత్యానికి గండికొట్టేందుకు భారత్ ఓ భారీ వ్యూహంతో ముందుకొస్తోంది. ఈ కీలక రంగంలో తయారీని ప్రోత్సహించేందుకు ఉద్దేశించిన పథకం విలువను మూడు రెట్లు పెంచి రూ. 7,000 కోట్లకు (సుమారు 788 మిలియన్ డాలర్లు) పైగా చేయాలని యోచిస్తున్నట్టు బ్లూమ్‌బర్గ్ తన కథనంలో వెల్లడించింది.ఎలక్ట్రిక్ వాహనాలు, పునరుత్పాదక ఇంధన వనరులు, రక్షణ పరికరాల తయారీలో రేర్ ఎర్త్ మ్యాగ్నెట్స్ అత్యంత కీలకం. ప్రపంచవ్యాప్తంగా 90 శాతం రేర్ ఎర్త్ ఖనిజాలను చైనాయే ప్రాసెస్ చేస్తోంది. ఇటీవల ఏప్రిల్‌లో ఈ ఖనిజాల ఎగుమతులపై చైనా ఆంక్షలు కఠినతరం చేయడంతో ప్రపంచ దేశాలు ఉలిక్కిపడ్డాయి.

## కాంగ్రెస్ గల్లా పట్టి పథకాలు
# అమలు చేపిస్తాం

- కుర్చీని కాపాడుకునేందుకు రేవంత్ రూ.100 కోట్లు రాహుల్‌కు పంపిస్తున్నాడు
- 4 కోట్ల మంది ప్రజల తరపున 4 లక్షల మంది జూబ్లీహిల్స్ ప్రజలు తీర్పు ఇవ్వాలి
- హైడ్రా రక్కసిని తరిమికొట్టండి
- బోరబండ రోడ్ షోలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్,బ్యూరో నవంబర్ 3 :**

ఈ ఎన్నికలు కారుకు, బు ల్డోజర్లకు మధ్య జరుగుతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామా రావు అన్నారు. పేదల ఇళ్లపైకి బుల్డోజర్లు పంపే ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. 'హైడ్రా అనే రాక్షసి పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం వేలాది పేదల ఇళ్లను కూల్చివేసింది. హైడ్రా బాధితుల కన్నీ ళ్లు చూస్తే ఎవరికైనా గుండె తరుక్కుపోతుం ది.ఈ రాక్షసి మాయం కావాలంటే ఈ నెల 11న కారు గుర్తుకు ఓటు వేయాలి', అని కేటీఆర్ అన్నారు. 'ప్రతి పేదవాడికి మేం అం డగా నిలబడతాం, అవసరమైతే బుల్డోజర్లకు అడ్డంగా పడుకుంటాం. సునీతమ్మకు నేను న్నా, కేసీఆర్ ఉన్నారు. అర్ధరాత్రి ఫోన్ చేసి నా అరగంటలో మీ ముందుంటాం', అని ఆయన భరోసా ఇచ్చారు. ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, రెండేళ్లు గడుస్తున్నా ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని కేటీఆర్ విమర్శించారు.



## తేమ పేరుతో పత్తి రైతులను దోచుకుంటున్నారు

- సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కవిత ఆగ్రహం
- సీఎం రేవంత్ రెడ్డి ప్రచారం ఆపి రైతుల సమస్యలపై దృష్టి పెట్టాలని హితవు
- తేమతో సంబంధం లేకుండా గిట్టుబాటు ధరకు పత్తి కొనాలని డిమాండ్

రాష్ట్రంలో పత్తి రైతుల పరిస్థితి దయనీయంగా మారిందని, తేమ పేరుతో కొనుగోలు కేంద్రాల్లో వారిని దారుణంగా మోసం చేస్తున్నారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) కేంద్రాల్లో అధికారులు సృష్టిస్తున్న ఇబ్బందుల వల్ల రైతులు గిట్టుబాటు ధర కోల్పోయి, ప్రైవేటు వ్యాపారులను ఆశ్రయించాల్సి వస్తోందని ఆమె ఆవేదన వ్యక్తం



చేశారు.ఆదిలాబాద్ జిల్లాలో చేపట్టిన 'జాగృతి జనం బాట' కార్యక్రమంలో భాగంగా ఆమె జిల్లా కేంద్రంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. "తేమ సాకుతో సీసీఐ అధికారులు రైతులను ఇబ్బంది పెడుతున్నారు. దీంతో దిక్కులేక రైతులు తమ పంటను ప్రైవేటుకు అమ్ముకుంటున్నారు.

## కాల్పుల విరమణ పొడిగించిన మావోలు

- తెలంగాణలో మరో ఆరు నెలల పాటు కాల్పుల విరమణ
- ప్రజల ఆకాంక్షల మేరకే ఈ పొడిగింపు అని వెల్లడి
- గత మే నెలలో ప్రకటించిన విరమణకు ఇది కొనసాగింపు
- శాంతి వాతావరణానికి కేంద్రం భంగం కలిగిస్తోందని ఆరోపణ
- రాష్ట్ర ప్రభుత్వం సహకరించాలని లేఖలో విజ్ఞప్తి



తెలంగాణలో కాల్పుల విరమణను మరో ఆరు నెలల పాటు పొడిగిస్తున్నట్లు మావోయిస్టు పార్టీ ప్రకటించింది. ఈ మేరకు ఆ పార్టీ అధికార ప్రతినిధి జగన్ పేరుతో సోమవారం ఓ అధికారిక లేఖ విడుదలైంది. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, రాష్ట్రంలో శాంతియుత వాతావరణాన్ని కొనసాగించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు లేఖలో స్పష్టం చేశారు.అయితే, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మాత్రం తెలంగాణలో నెలకొన్న శాంతి వాతావరణానికి భంగం కలిగించేందుకు ప్రయత్నిస్తోందని జగన్ తన లేఖలో తీవ్ర ఆరోపణలు చేశారు.

# చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ఫామ్ హౌస్ లు,రిసార్ట్స్ యజమానులకు నోటీసులు

**- ఎలాంటి చట్ట విరుద్ధమైన కార్యక్రమాలు నిర్వహించకూడదు**
**- సిఐ మన్మధ కుమార్**



చౌటుప్పల్,నవంబర్03(నిజం చెపుతాం):చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న అన్ని ఫామ్ హౌస్‌లు,రిసార్ట్స్ లలో ఇటీవల అనుమతి లేకుండా రేవ్ పార్టీలు,అశ్లీలత,డిజే, మద్యం,తదితర చట్ట విరుద్ధమైన పార్టీలు నిర్వహించిన పలు సంఘటనలు వెలుగులోకి వచ్చాయి.కాబట్టి చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న అన్ని ఫామ్ హౌస్‌లు,రిసార్ట్స్ యజమానులకు చౌటుప్పల్ సిఐ జి.మన్మధ కుమార్ నోటీసులు జారీ చేశారు.ఈ సందర్భంగా సిఐ మన్మధ కుమార్ వారికి తగిన సూచనలు చేశారు. బాధ్యతగా వ్యవహరించి,అన్ని విధాల చట్టానికి లోబడి పనిచేయాలని వారికి వివరించారు.

# రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు వెంటనే స్కాలర్షిప్ లు విడుదల చేయాలి..

**- శ్రీ నవ భారత్ డిగ్రీ కళాశాల ఎదుట విద్యార్థుల నిరసన**




యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: అక్టోబర్ 03(నిజం చెపుతాం)గతంలో ఇచ్చిన హామీ మేరకు పెండింగ్ లో ఉన్న ఫీజు రీయంబర్స్మెంట్,స్కాలర్షిప్ లు వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ...సోమవారం భువనగిరి పట్టణ కేంద్రంలోని స్థానిక శ్రీ నవభారత్ డిగ్రీ,పీజీ కళాశాలల విద్యార్థులు స్వచ్ఛందంగా తరగతులు బహిష్కరించి కళాశాల ఎదుట నల్ల బ్యాడ్జిలతో నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కళాశాల మేనేజింగ్ డైరెక్టర్,ప్రిన్సిపల్ చిక్క ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ...విద్యార్థుల పెండింగ్ స్కాలర్షిప్ లు విడుదల చేయాలని రాష్ట్రవ్యాప్తంగా ప్రైయివేట్ ఉన్నత విద్య సంస్థల సమాఖ్య ఇచ్చిన పిలుపు మేరకు నేటి నుంచి తమ కళాశాలలను మూసివేయడం జరుగుతుందన్నారు.బకాయిలు విడుదల చేసే దాక బంద్ విరమించేది లేదని తెలిపారు.గత రెండేళ్ల నుంచి ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు పలువురు మంత్రులు,అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ చైర్మన్ బాలకృష్ణ రెడ్డిని కలిసి ఎన్నో వినతి పత్రాలు అందజేయడం జరిగిందన్నారు. చివరికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రత్యక్షంగా కలిసి ఫీజు రియంబర్స్మెంట్,స్కాలర్షిప్ ల బకాయిలు విడుదల చేయాలని కోరిన ఏమాత్రం ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో స్వయాన సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో మాట్లాడుతూ...విద్యార్థుల పెండింగ్ రీయంబర్స్మెంట్,స్కాలర్షిప్ లు అంచెలంచెలుగా వాయిదాల ప్రకారం మొత్తం చెల్లించడం జరుగు తుందని హామీ ఇచ్చారు.కానీ నేటి వరకు స్వయానా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ నెరవేరలేదన్నారు.ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిలను విడుతల వారీగా విడుదల చేస్తామని ఈ నాటికి కూడా చెల్లించ లేదన్నారు.గతంలో తాము కళాశాలను బంద్ చేసినప్పుడు ప్రభుత్వం యాజమాన్యాన్ని చర్చలకు ఆహ్వానించింది.ఆ చర్చల్లో ప్రభుత్వం రెండు విడతల్లో రూ.1200 కోట్ల చెల్లింపుకు అంగీకరించింది. మొదటి విడతగా దసరాకు రూ.600 కోట్లు తక్షణమే విడుదల చేస్తామని,మిగిలిన మొత్తాన్ని దీపావళి నాటికి చెల్లిస్తామని హామీ ఇచ్చింది. కానీ నేటికీ ఒక్క రూపాయి కూడా విడుదల చేయకపోవడంతో విధిలేని పరిస్థితుల్లో రాష్ట్ర వ్యాప్తంగా ప్రైయివేట్ కాలేజీల యాజమాన్యాలు మరోసారి బంద్ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు.ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్,స్కాలర్షిప్ బకాయిలు విడుదల చేసేంతవరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రైయివేట్ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలు తెరిచే ప్రసక్తే లేదని,3 నుంచి నిరవధిక బందుకు పిలుపునిచ్చామని తెలిపారు. విద్యార్థులు,తల్లిదండ్రులు తమ ఆందోళనకు స్వచ్ఛందంగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎల్లెష్,మహిళా అధ్యాపకులు పద్మ,స్పందన,ధరణి,ప్రసన్న,మౌనిక,అంబికా,పరిపూర్ణ,దీపిక,కల్పన, అధ్యాపకులు రమేష్, శ్రీధర్,సంతోష్,క్రాంతి,సునిల్,రఫీ,శ్రీకాంత్,శ్రవణ్, వెంకటేష్, మాజిద్,మనోహర్,నరేందర్,ఫూల్ చంద్,బాలకృష్ణ,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల వద్ద జరిగిన బస్సు ప్రమాద ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసిన మునుగోడు మాజీ ఎమ్మెల్యే

**- కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి**



చౌటుప్పల్,నవంబర్03(నిజం చెపుతాం):రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మీర్జాగూడసమీపంలో ఆర్టీసీ బస్సును టిప్పర్ ఢీకొన్న ఘోర రోడ్డు ప్రమాదంలో 21 మంది అమాయక ప్రాణాలు కోల్పోవడం ఎంతో విషాదకరం.ఈ భయానక ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నట్లు బిఆర్ఎస్ పార్టీ మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి తెలిపారు. మరణించిన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు.ఈ విషాద సమయంలో వారి కుటుంబాలకు ధైర్యం చేకూర్చాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణం 10 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించి,వారి కుటుంబాలను ఆదుకోవాలని కోరారు.ప్రమాదంలో గాయపడిన వారికి అత్యుత్తమ వైద్య సదుపాయాలు అందించడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ప్రజల ప్రాణ భద్రత కోసం రహదారులపై కఠిన చర్యలు తీసుకోవడం అత్యవసరమని ప్రభుత్వానికి సూచించారు.

# చేవెళ్ల వద్ద జరిగిన బస్సు ప్రమాద ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసిన మునుగోడు ఎమ్మెల్యే



మునుగోడు నవంబర్ 03 (నిజం న్యూస్): రంగారెడ్డి జిల్లా,చేవెళ్ల మండలం మీర్జాగూడ సమీపంలో ఆర్టీసీ బస్సును టిప్పర్ లారీ ఢీకొన్న ఘోర రోడ్డు ప్రమాదంలో 21 మంది అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోవడం ఎంతో విషాదకరం.ఈ భయానక ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నట్లు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలిపారు.మరణించిన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు.ఈ విషాద సమయంలో వారి కుటుంబాలకు ధైర్యం కలగాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారికి అత్యుత్తమ వైద్య సదుపాయాలు అందించడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని విజ్ఞప్తి చేశారు.ప్రజల ప్రాణభద్రత కోసం రహదారులపై కఠిన చర్యలు తీసుకోవడం అత్యవసరమని సూచించారు...

# ఆర్.ఎం.పి, పిఎంపీలకు ప్రభుత్వ గుర్తింపు కార్డులు ఇచ్చేవరకు సంఘటితంగా పోరాడుదాం.

**- ఆర్ఎంపి, పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ పాలకుర్తి నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ సింగారపు భీమయ్య.**



తొర్రూరు నవంబర్ 03(నిజం చెప్పుతాం)ఆర్ఎంపీపీ ఎంపీ గ్రామీణ వైద్యులకు ప్రభుత్వ గుర్తింపు కార్డులు ఇచ్చేవరకు సంగతితంగా పోరాడదాం అని ఆర్.ఎం.పి.ఎం.పి వెల్ఫేర్ అసోసియేషన్ పాలకుర్తి నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ సింగారపు భీమయ్య అన్నారు. సోమవారం తొర్రూరు మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ వైద్యుల సంఘాలు ఎన్నున్నా ఏది ఏమైనా సంఘాలన్నీ ఒక తాటిపైకి వచ్చి గ్రామీణ వైద్యులకు ప్రభుత్వ గుర్తింపు కార్డులు అందజేసేంతవరకు కలిసి పోరాటాలు చేయాలని కోరారు. నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నా నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ గా అప్పజెప్పిన నా బాధ్యతను నిబద్ధతతో సక్రమంగా నిర్వర్తిస్తూ ఆర్ఎంపీ, పీఎంపీల సమస్యల పైన అనునిత్యం పోరాటం చేస్తానని అన్నారు.

# అకాల వర్షానికి నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

**- బిజెపి నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి**



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: 03(నిజం చెపుతాం)భువనగిరి బిజెపి పార్టీ మండల శాఖ అధ్యక్షులు చీర్కా సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో భువనగిరి మండల పరిధిలోని తుక్కాపురం గ్రామంలో ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బిజెపి శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు బస్వాపురం నరసయ్య సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...అకాల వర్షం కారణంగా రైతులకు తీవ్ర నష్టం జరిగిందని దీనిని ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులను ఆదుకోవాలని ఐకెపి సెంటర్లలో ఉన్న ధాన్యాన్ని బేషరతుగా వెంటనే కొనుగోలు చేయాలని అన్నారు అలాగే నష్టపోయిన రైతులకు ఎకరాకు 30 వేల చొప్పున నష్ట పరిహారం ప్రభుత్వం ఇవ్వాలని రైతులకు బోనస్ గా ఇస్తానన్న 500 రూపాయలు వెంటనే చెల్లించాలని అన్నారు, అలాగే రాష్ట్రంలో ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం వెంటనే అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్,మాజీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్,పడమటి జగన్మోహన్ రెడ్డి,చంద మహేందర్,మండల ఇంచార్జ్ జైనపల్లి శ్యాంసుందర్ రెడ్డి,పట్నం శ్రీనివాస్,ఫకీర్ రాజేందర్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శులు నాగు వినోద్ కుమార్,మాటూరి అనిల్ గౌడ్,జిల్లా కౌన్సిల్ మెంబర్ బబ్బూరి సురేష్ గౌడ్,కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు పడమటి మాణిక్యం రెడ్డి,మట్ట ఆంజనేయులు గౌడ్,కొత్తపెల్లి చంద్రశేఖర్,భువనగిరి సిద్దు గౌడ్,బబ్బూరి శంకర్ గౌడ్,బూత్ అధ్యక్షులు ఎలకొండ రాజశేఖర్ రెడ్డి,రత్నపురం శ్రీకాంత్,సీనియర్ మండల నాయకులు,వల్లపు సతీష్,ఎలకొండ సుధాకర్ రెడ్డి,వల్లపు సురేష్,రసాల పుల్లయ్య, కంటం రాజమోహన్,కంటం నరేష్,కోలా శివ,దుర్గ,పిట్టల కిరణ్,రసాల సత్యనారాయణ,పొట్ట రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# విప్లవాలకు అంతం లేదు, అంతిమంగా ప్రజా పోరాటాలదే విజయం

**- నక్సలిజాన్ని లేకుండా చేయడం విప్లవోద్యమ చరిత్రలో ఏనాడు జరగలేదు.నేడూ జరగదు**
**-సీపీఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్..**




మోటకొండూరు: నవంబర్ 03(నిజం చెపుతాం) ప్రజలు సాగిస్తున్న విప్లవాన్ని అంతం చేయడం విప్లవోద్యమ చరిత్రలో ఎన్నడూ జరగలేదని,నేడు బీజేపీ మోడీ,అమిత్ షా లు ఆపరేషన్ కగార్ పేరుతో సాగిస్తున్న రాజ్యాంగ,చట్ట వ్యతిరేక,అప్రజాస్వామిక హంతక చర్యల ద్వారా,ప్రాణాలతో పట్టుకొని చిత్ర హింసలకు గురి చేసి బూటకపు ఎన్ కౌంటర్ లలో చంపినా విప్లవం ఏనాడు నిర్మూలించబడదని అది కొంత కాలం స్తబ్దతకు గురవుతుందే గానీ అంతం చేయడం అసాధ్యమని,మోడీ, అమిత్ షాలు వచ్చే మార్చ్ వరకు దేశాన్ని నక్సల్స్ రహిత దేశంగా మార్చుతామని చెప్పడమంటే,నేడు బడా కార్పోరేట్ సంస్థలకు దేశ సంపదను దోచిపెట్టే అజండాను మరింత తీవ్రతరం చేయడానికే నక్సల్స్ ను లేకుండా చేస్తామని చెపుతున్నారని ప్రజలు అర్థం చేసుకుంటున్నారని,నక్సలిజాన్ని నిర్మూలిస్తామని గతంలో అనేక మంది దోపిడీ పాలక వర్గాలు శపథం చేశాయని చరిత్ర చెత్త బుట్టలలో కలిసిపోయారే గానీ విప్లవ కారులను,విప్లవోద్యమాన్ని ఏమీ చేయలేకపోయారని,నేడు మోడీ,అమిత్ షాలు కూడా నక్సలైట్లను లేకుండా చేస్తామని చెప్పడం అసాధ్యమని సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్ స్పష్టం చేశారు. సోమవారం నాడు మోటాకొండూరు మండల పరిధిలోని ఇక్కుర్తి గ్రామంలో అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా జండావిష్కరణ కార్యక్రమం జరిగింది.సీపీఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ సీనియర్ నాయకులు చిర బోయిన కొమురయ్య,గ్రామ కమిటీ కార్యదర్శి సాదుల శ్రీకాంత్ లు రెండు చోట్ల జండాలను ఆవిష్కరించారు. అమరవీరులకు రెండు నిమిషాలు సంతాప సూచకంగా మౌనం పాటించి ఘనంగా విప్లవ జోహార్లు తెలిపారు.అనంతరం జరిగిన సభలో జనార్ధన్ మాట్లాడుతూ...ఇందిరా గాంధీ ఎమర్జెన్సీ కాలంలో పోలీస్ బూటకపు ఎన్ కౌంటర్ లలో,శత్రు దాడులలో,అనారోగ్యంతో అనేక మంది వీర యోధులు నేలరాలారని,వారి త్యాగాలు,వారి ఆశయాలు హిమాలయాల కన్న ఉన్నతమైనవని,ప్రజలకు నిత్యం వెలుగునిస్తూ ఎల్లపుడూ వారు చిరంజీవులుగా జీవిస్తూనే ఉంటారని,దోపిడీ వ్యవస్థను అంతం చేసి,దాని స్థానంలో నూతన ప్రజాస్వామిక విప్లవంను పరిపూర్తి చేసేంత వరకు విప్లవోద్యమాన్ని పురోగమించేలా మార్గదర్శకులుగా ఉంటారని అన్నారు.నేడు కేంద్రంలో,రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీ జే పీ,కాంగ్రెస్ ప్రభుత్వాలు రైతుల వరి,పత్తి,మొక్క జొన్న పంటలు వర్షంతో క్వింటాళ్ల కొద్ది తడిపోయి దిక్కుతోచని స్థితిలో ఉన్న రైతాంగాన్ని ఆదుకోవడంలో నిర్లక్ష్యం చేస్తున్నాయని,రైతుల పరిస్థితిని గమనిస్తే ఎంతో ఆవేదనతో కళ్ళాల వద్ద కుమిలి కుమిలి ఏడుస్తున్నారని,పంటలకు ప్రకృతి వైపరీత్యం వల్ల నష్టం జరిగితే ఆ రైతులకు నష్టపరిహారం కు సంబంధించి నిర్దిష్టమైన పంటల బీమా ఖచ్చితంగా ఉండాలని అపుడు రైతు కొంత మేరకు ధైర్యంగా ఉండడానికి అవకాశం ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు.కూలీ సంఘం (ఏ.ఐ.కె.ఎం.ఎస్) రాష్ట్ర అద్యక్షులు మామిడాల భిక్షపతి,జిల్లా అధ్యక్ష,ఉపాధ్యక్షులు,సహాయ కార్యదర్శి కల్లెపు అడివయ్య,చిర బోయిన రాజయ్య,పున్నపురెడ్డి రాఘవ రెడ్డి,వంగాల మధుసూదన్ రెడ్డి,వంగాల నర్సింహారెడ్డి,ఊరడి రామ చంద్రు,బడికే ఉపేందర్,ఓరుగంటి మైసయ్య,శిఖిలం వెంకటేష్,ఆకుల కృష్ణ, శివరాత్రి భిక్షపతి,ఓరుగంటి సత్తయ్య,కాలే అంజయ్య,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ లకు 42% రిజర్వేషన్ విద్య ఉద్యోగ స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ పెంచాలి




మునుగోడు నవంబర్ 03 (నిజం న్యూస్): నల్గొండ జిల్లా, మునుగోడు మండలంలో తాసిల్దార్ కి రిప్రజెంటేషను ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమం లో నల్గొండ జిల్లా బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ అధ్యక్షులు నెలికంటి రాఘవేంద్ర యాదవ్ మాట్లాడుతూ బీసీ లకు 42% రిజర్వేషన్స్ విద్య, ఉద్యోగ,స్థానిక సంస్థలో రిజర్వేషన్స్ పెంచాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం నిర్వహించి కేంద్రం పై ఒత్తిడి చేసి 9 వ షెడ్యూల్ లో చేర్చి అమలు చేయాలని మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో జేఏసీ జిల్లా నాయకులు మల్గ యదయ్య, మునుగోడు మండల జేఏసీ నాయకు లింగస్వామి, సైదులు మహారాజ్, పాండరి, కృపాటి లక్ష్మయ్య, దండు వినయ్, రాసమల్ల కృష్ణ యాదవ్, మండల నాయకులు అందుగుల రాజు, లక్ష్మణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు...

# సామాజిక సేవలో ముందుండే బీర్ల ఫౌండేషన్ - బాధిత కుటుంబాలకు ఆదరణ

ఆలేరు, నవంబర్ 3 (నిజం చెపుతాం):యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని 9వ వార్డు ఎగ్గిడి ఎల్లమ్మ,10వ వార్డు సంఘీ ఆంజనేయులు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు.ఈ సందర్భంగా మృతుల కుటుంబాలకు బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యం సహాయంగా అందజేశారు.ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య,బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత సూచనల మేరకు,ఈ సహాయక కార్యక్రమాన్ని ఆలేరు పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఎంఏ.ఎజాస్ సమన్వయంతో నిర్వహించారు.కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి,వారి బాధను పంచుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీర్ల ఫౌండేషన్ ఎల్లప్పుడూ సామాజిక సేవలో ముందుంటుంది. కష్టసమయంలో ప్రజల పక్కనే ఉంటాం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎగ్గిడి శ్రీశైలం,ఆలేరు పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మల్లెల శ్రీకాంత్,కలకుంట్ల లోకేష్,జూకంటి సంపత్,జెట్ట సిద్దులు,మర్రెడ్డి వెంకట్ రెడ్డి,కొన్నె మల్లేష్,సుక్క రామస్వామి,సుధాకర్,ఎగ్గిడి ఉప్పలయ్య,7వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ కాసుల భాస్కర్,ఎండి.జావిద్, పాము శివ, వెళ్ళ నవీన్, ఎగ్గిడి ప్రవీణ్, కంకల బాలరాజు, రేగు ఉపేందర్, సాగర్, కంకల లింగుస్వామి తదితరులు పాల్గొన్నారు.



# చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ఫామ్ హౌస్ లు,రిసార్ట్స్ యజమానులకు నోటీసులు

**- ఎలాంటి చట్ట విరుద్ధమైన కార్యక్రమాలు నిర్వహించకూడదు**
**- సిఐ మన్మధ కుమార్**



చౌటుప్పల్,నవంబర్03(నిజం చెపుతాం):చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న అన్ని ఫామ్ హౌస్లు,రిసార్ట్స్ లలో ఇటీవల అనుమతి లేకుండా రేవ్ పార్టీలు,అశ్లీలత,డిజే, మద్యం,తదితర చట్ట విరుద్ధమైన పార్టీలు నిర్వహించిన పలు సంఘటనలు వెలుగులోకి వచ్చాయి.కాబట్టి చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న అన్ని ఫామ్ హౌస్లు,రిసార్ట్స్ యజమానులకు చౌటుప్పల్ సిఐ జి.మన్మధ కుమార్ నోటీసులు జారీ చేశారు.ఈ సందర్భంగా సిఐ మన్మధ కుమార్ వారికి తగిన సూచనలు చేశారు. బాధ్యతగా వ్యవహరించి,అన్ని విధాల చట్టానికి లోబడి పనిచేయాలని వారికి వివరించారు.

# రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు వెంటనే స్కాలర్షిప్ లు విడుదల చేయాలి..

**- శ్రీ నవ భారత్ డిగ్రీ కళాశాల ఎదుట విద్యార్థుల నిరసన**




యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: అక్టోబర్ 03(నిజం చెపుతాం)గతంలో ఇచ్చిన హామీ మేరకు పెండింగ్ లో ఉన్న ఫీజు రీయంబర్స్మెంట్,స్కాలర్షిప్ లు వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ...సోమవారం భువనగిరి పట్టణ కేంద్రంలోని స్థానిక శ్రీ నవభారత్ డిగ్రీ,పీజీ కళాశాలల విద్యార్థులు స్వచ్ఛందంగా తరగతులు బహిష్కరించి కళాశాల ఎదుట నల్ల బ్యాడ్జిలతో నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కళాశాల మేనేజింగ్ డైరెక్టర్,ప్రిన్సిపల్ చిక్క ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ...విద్యార్థుల పెండింగ్ స్కాలర్షిప్ లు విడుదల చేయాలని రాష్ట్రవ్యాప్తంగా ప్రైయివేట్ ఉన్నత విద్య సంస్థల సమాఖ్య ఇచ్చిన పిలుపు మేరకు నేటి నుంచి తమ కళాశాలలను మూసివేయడం జరుగుతుందన్నారు.బకాయిలు విడుదల చేసే దాక బంద్ విరమించేది లేదని తెలిపారు.గత రెండేళ్ల నుంచి ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు పలువురు మంత్రులు,అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ చైర్మన్ బాలకృష్ణ రెడ్డిని కలిసి ఎన్నో వినతి పత్రాలు అందజేయడం జరిగిందన్నారు. చివరికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రత్యక్షంగా కలిసి ఫీజు రియంబర్స్మెంట్,స్కాలర్షిప్ ల బకాయిలు విడుదల చేయాలని కోరిన ఏమాత్రం ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో స్వయాన సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో మాట్లాడుతూ...విద్యార్థుల పెండింగ్ రీయంబర్స్మెంట్,స్కాలర్షిప్ లు అంచెలంచెలుగా వాయిదాల ప్రకారం మొత్తం చెల్లించడం జరుగుతుందని హామీ ఇచ్చారు.కానీ నేటి వరకు స్వయానా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ నెరవేరలేదన్నారు.ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిలను విడుతల వారీగా విడుదల చేస్తామని ఈ నాటికి కూడా చెల్లించ లేదన్నారు.గతంలో తాము కళాశాలను బంద్ చేసినప్పుడు ప్రభుత్వం యాజమాన్యాన్ని చర్చలకు ఆహ్వానించింది.ఆ చర్చల్లో ప్రభుత్వం రెండు విడతల్లో రూ.1200 కోట్ల చెల్లింపుకు అంగీకరించింది. మొదటి విడతగా దసరాకు రూ.600 కోట్లు తక్షణమే విడుదల చేస్తామని,మిగిలిన మొత్తాన్ని దీపావళి నాటికి చెల్లిస్తామని హామీ ఇచ్చింది. కానీ నేటికీ ఒక్క రూపాయి కూడా విడుదల చేయకపోవడంతో విధిలేని పరిస్థితుల్లో రాష్ట్ర వ్యాప్తంగా ప్రైయివేట్ కాలేజీల యాజమాన్యాలు మరోసారి బంద్ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు.ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్,స్కాలర్షిప్ బకాయిలు విడుదల చేసేంతవరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రైయివేట్ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలు తెరిచే ప్రసక్తే లేదని,3 నుంచి నిరవధిక బందుకు పిలుపునిచ్చామని తెలిపారు. విద్యార్థులు,తల్లిదండ్రులు తమ ఆందోళనకు స్వచ్ఛందంగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎల్లేష్,మహిళా అధ్యాపకులు పద్మ,స్పందన,ధరణి,ప్రసన్న,మౌనిక,అంబికా,పరిపూర్ణ,దీపిక,కల్పన, అధ్యాపకులు రమేష్, శ్రీధర్,సంతోష్,క్రాంతి,సునిల్,రఫీ,శ్రీకాంత్,శ్రవణ్, వెంకటేష్, మాజిద్,మనోహర్,నరేందర్,ఫూల్ చంద్,బాలకృష్ణ,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల వద్ద జరిగిన బస్సు ప్రమాద ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసిన మునుగోడు మాజీ ఎమ్మెల్యే

**- కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి**



చౌటుప్పల్,నవంబర్03(నిజం చెపుతాం):రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మీర్జాగూడసమీపంలో ఆర్టీసీ బస్సును టిప్పర్ ఢీకొన్న ఘోర రోడ్డు ప్రమాదంలో 21 మంది అమాయక ప్రాణాలు కోల్పోవడం ఎంతో విషాదకరం.ఈ భయానక ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నట్లు బిఆర్ఎస్ పార్టీ మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి తెలిపారు. మరణించిన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు.ఈ విషాద సమయంలో వారి కుటుంబాలకు ధైర్యం చేకూర్చాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణం 10 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించి,వారి కుటుంబాలను ఆదుకోవాలని కోరారు.ప్రమాదంలో గాయపడిన వారికి అత్యుత్తమ వైద్య సదుపాయాలు అందించడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ప్రజల ప్రాణ భద్రత కోసం రహదారులపై కఠిన చర్యలు తీసుకోవడం అత్యవసరమని ప్రభుత్వానికి సూచించారు.

# చేవెళ్ల వద్ద జరిగిన బస్సు ప్రమాద ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసిన మునుగోడు ఎమ్మెల్యే



మునుగోడు నవంబర్ 03 (నిజం న్యూస్): రంగారెడ్డి జిల్లా,చేవెళ్ల మండలం మీర్జాగూడ సమీపంలో ఆర్టీసీ బస్సును టిప్పర్ లారీ ఢీకొన్న ఘోర రోడ్డు ప్రమాదంలో 21 మంది అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోవడం ఎంతో విషాదకరం.ఈ భయానక ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నట్లు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలిపారు.మరణించిన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు.ఈ విషాద సమయంలో వారి కుటుంబాలకు ధైర్యం కలగాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారికి అత్యుత్తమ వైద్య సదుపాయాలు అందించడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని విజ్ఞప్తి చేశారు.ప్రజల ప్రాణభద్రత కోసం రహదారులపై కఠిన చర్యలు తీసుకోవడం అత్యవసరమని సూచించారు...

# ఆర్.ఎం.పి, పిఎంపీలకు ప్రభుత్వ గుర్తింపు కార్డులు ఇచ్చేవరకు సంఘటితంగా పోరాడుదాం.

**- ఆర్ఎంపి, పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ పాలకుర్తి నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ సింగారపు భీమయ్య.**



తొర్రూరు నవంబర్ 03(నిజం చెప్పుతాం)ఆర్ఎంపీపీ ఎంపీ గ్రామీణ వైద్యులకు ప్రభుత్వ గుర్తింపు కార్డులు ఇచ్చేవరకు సంగతితంగా పోరాడదాం అని ఆర్.ఎం.పి.ఎం.పి వెల్ఫేర్ అసోసియేషన్ పాలకుర్తి నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ సింగారపు భీమయ్య అన్నారు. సోమవారం తొర్రూరు మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ వైద్యుల సంఘాలు ఎన్నున్నా ఏది ఏమైనా సంఘాలన్నీ ఒక తాటిపైకి వచ్చి గ్రామీణ వైద్యులకు ప్రభుత్వ గుర్తింపు కార్డులు అందజేసేంతవరకు కలిసి పోరాటాలు చేయాలని కోరారు. నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నా నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ గా అప్పజెప్పిన నా బాధ్యతను నిబద్ధతతో సక్రమంగా నిర్వర్తిస్తూ ఆర్ఎంపీ, పీఎంపీల సమస్యల పైన అనునిత్యం పోరాటం చేస్తానని అన్నారు.

# అకాల వర్షానికి నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

**- బిజెపి నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి**



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: 03(నిజం చెపుతాం)భువనగిరి బిజెపి పార్టీ మండల శాఖ అధ్యక్షులు చీర్కా సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో భువనగిరి మండల పరిధిలోని తుక్కాపురం గ్రామంలో ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బిజెపి శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు బస్వాపురం నరసయ్య సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...అకాల వర్షం కారణంగా రైతులకు తీవ్ర నష్టం జరిగిందని దీనిని ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులను ఆదుకోవాలని ఐకెపి సెంటర్లలో ఉన్న ధాన్యాన్ని బేషరతుగా వెంటనే కొనుగోలు చేయాలని అన్నారు అలాగే నష్టపోయిన రైతులకు ఎకరాకు 30 వేల చొప్పున నష్ట పరిహారం ప్రభుత్వం ఇవ్వాలని రైతులకు బోనస్ గా ఇస్తానన్న 500 రూపాయలు వెంటనే చెల్లించాలని అన్నారు, అలాగే రాష్ట్రంలో ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం వెంటనే అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్,మాజీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్,పడమటి జగన్మోహన్ రెడ్డి,చంద మహేందర్,మండల ఇంచార్జ్ జైనపల్లి శ్యాంసుందర్ రెడ్డి,పట్నం శ్రీనివాస్,ఫకీర్ రాజేందర్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శులు నాగు వినోద్ కుమార్,మాటూరి అనిల్ గౌడ్,జిల్లా కౌన్సిల్ మెంబర్ బబ్బూరి సురేష్ గౌడ్,కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు పడమటి మాణిక్యం రెడ్డి,మట్ట ఆంజనేయులు గౌడ్,కొత్తపెల్లి చంద్రశేఖర్,భువనగిరి సిద్దు గౌడ్,బబ్బూరి శంకర్ గౌడ్,బూత్ అధ్యక్షులు ఎలకొండ రాజశేఖర్ రెడ్డి,రత్నపురం శ్రీకాంత్,సీనియర్ మండల నాయకులు,వల్లపు సతీష్,ఎలకొండ సుధాకర్ రెడ్డి,వల్లపు సురేష్,రసాల పుల్లయ్య, కంటం రాజమోహన్,కంటం నరేష్,కోలా శివ,దుర్గ,పిట్టల కిరణ్,రసాల సత్యనారాయణ,పొట్ట రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# విప్లవాలకు అంతం లేదు, అంతిమంగా ప్రజా పోరాటాలదే విజయం

**- నక్సలిజాన్ని లేకుండా చేయడం విప్లవోద్యమ చరిత్రలో ఏనాడు జరగలేదు.నేడూ జరగదు**
**-సీపీఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్..**




మోటకొండూరు: నవంబర్ 03(నిజం చెపుతాం) ప్రజలు సాగిస్తున్న విప్లవాన్ని అంతం చేయడం విప్లవోద్యమ చరిత్రలో ఎన్నడూ జరగలేదని,నేడు బీజేపీ మోడీ,అమిత్ షా లు ఆపరేషన్ కగార్ పేరుతో సాగిస్తున్న రాజ్యాంగ,చట్ట వ్యతిరేక,అప్రజాస్వామిక హంతక చర్యల ద్వారా,ప్రాణాలతో పట్టుకొని చిత్ర హింసలకు గురి చేసి బూటకపు ఎన్ కౌంటర్ లలో చంపినా విప్లవం ఏనాడు నిర్మూలించబడదని అది కొంత కాలం స్తబ్దతకు గురవుతుందే గానీ అంతం చేయడం అసాధ్యమని,మోడీ, అమిత్ షాలు వచ్చే మార్చ్ వరకు దేశాన్ని నక్సల్స్ రహిత దేశంగా మార్చుతామని చెప్పడమంటే,నేడు బడా కార్పోరేట్ సంస్థలకు దేశ సంపదను దోచిపెట్టే అజండాను మరింత తీవ్రతరం చేయడానికే నక్సల్స్ ను లేకుండా చేస్తామని చెపుతున్నారని ప్రజలు అర్థం చేసుకుంటున్నారని,నక్సలిజాన్ని నిర్మూలిస్తామని గతంలో అనేక మంది దోపిడీ పాలక వర్గాలు శపథం చేశాయని చరిత్ర చెత్త బుట్టలలో కలిసిపోయారే గానీ విప్లవ కారులను,విప్లవోద్యమాన్ని ఏమీ చేయలేకపోయారని,నేడు మోడీ,అమిత్ షాలు కూడా నక్సలైట్లను లేకుండా చేస్తామని చెప్పడం అసాధ్యమని సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్ స్పష్టం చేశారు. సోమవారం నాడు మోటాకొండూరు మండల పరిధిలోని ఇక్కుర్తి గ్రామంలో అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా జండావిష్కరణ కార్యక్రమం జరిగింది.సీపీఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ సీనియర్ నాయకులు చిర బోయిన కొమురయ్య,గ్రామ కమిటీ కార్యదర్శి సాదుల శ్రీకాంత్ లు రెండు చోట్ల జండాలను ఆవిష్కరించారు. అమరవీరులకు రెండు నిమిషాలు సంతాప సూచకంగా మౌనం పాటించి ఘనంగా విప్లవ జోహార్లు తెలిపారు.అనంతరం జరిగిన సభలో జనార్ధన్ మాట్లాడుతూ...ఇందిరా గాంధీ ఎమర్జెన్సీ కాలంలో పోలీస్ బూటకపు ఎన్ కౌంటర్ లలో,శత్రు దాడులలో,అనారోగ్యంతో అనేక మంది వీర యోధులు నేలరాలారని,వారి త్యాగాలు,వారి ఆశయాలు హిమాలయాల కన్న ఉన్నతమైనవని,ప్రజలకు నిత్యం వెలుగునిస్తూ ఎల్లపుడూ వారు చిరంజీవులుగా జీవిస్తూనే ఉంటారని,దోపిడీ వ్యవస్థను అంతం చేసి,దాని స్థానంలో నూతన ప్రజాస్వామిక విప్లవంను పరిపూర్తి చేసేంత వరకు విప్లవోద్యమాన్ని పురోగమించేలా మార్గదర్శకులుగా ఉంటారని అన్నారు.నేడు కేంద్రంలో,రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీ జే పీ,కాంగ్రెస్ ప్రభుత్వాలు రైతుల వరి,పత్తి,మొక్క జొన్న పంటలు వర్షంతో క్వింటాళ్ల కొద్ది తడిపోయి దిక్కుతోచని స్థితిలో ఉన్న రైతాంగాన్ని ఆదుకోవడంలో నిర్లక్ష్యం చేస్తున్నాయని,రైతుల పరిస్థితిని గమనిస్తే ఎంతో ఆవేదనతో కళ్ళాల వద్ద కుమిలి కుమిలి ఏడుస్తున్నారని,పంటలకు ప్రకృతి వైపరీత్యం వల్ల నష్టం జరిగితే ఆ రైతులకు నష్టపరిహారం కు సంబంధించి నిర్దిష్టమైన పంటల బీమా ఖచ్చితంగా ఉండాలని అపుడు రైతు కొంత మేరకు ధైర్యంగా ఉండడానికి అవకాశం ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు.కూలీ సంఘం (ఏ.ఐ.కె.ఎం.ఎస్) రాష్ట్ర అధ్యక్షులు మామిడాల భిక్షపతి,జిల్లా అధ్యక్ష,ఉపాధ్యక్షులు,సహాయ కార్యదర్శి కల్లెపు అడివయ్య,చిర బోయిన రాజయ్య,పున్నపురెడ్డి రాఘవ రెడ్డి,వంగాల మధుసూదన్ రెడ్డి,వంగాల నర్సింహారెడ్డి,ఊరడి రామ చంద్రు,బడికె ఉపేందర్,ఓరుగంటి మైసయ్య,శిఖిలం వెంకటేష్,ఆకుల కృష్ణ, శివరాత్రి భిక్షపతి,ఓరుగంటి సత్తయ్య,కాలే అంజయ్య,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ లకు 42% రిజర్వేషన్ విద్య ఉద్యోగ స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ పెంచాలి




మునుగోడు నవంబర్ 03 (నిజం న్యూస్): నల్గొండ జిల్లా, మునుగోడు మండలంలో తాసిల్దార్ కి రిప్రజెంటేషను ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమం లో నల్గొండ జిల్లా బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ అధ్యక్షులు నెలికంటి రాఘవేంద్ర యాదవ్ మాట్లాడుతూ బీసీ లకు 42% రిజర్వేషన్స్ విద్య, ఉద్యోగ,స్థానిక సంస్థలో రిజర్వేషన్స్ పెంచాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం నిర్వహించి కేంద్రం పై ఒత్తిడి చేసి 9 వ షెడ్యూల్ లో చేర్చి అమలు చేయాలని మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో జేఏసీ జిల్లా నాయకులు మల్గ యదయ్య, మునుగోడు మండల జేఏసీ నాయకు లింగస్వామి, సైదులు మహారాజ్, పాండరి, కృపాటి లక్ష్మయ్య, దండు వినయ్, రాసమల్ల కృష్ణ యాదవ్, మండల నాయకులు అందుగుల రాజు, లక్ష్మణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు...

# సామాజిక సేవలో ముందుండే బీర్ల ఫౌండేషన్ - బాధిత కుటుంబాలకు ఆదరణ

ఆలేరు, నవంబర్ 3 (నిజం చెపుతాం):యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని 9వ వార్డు ఎగ్గిడి ఎల్లమ్మ,10వ వార్డు సంఘీ ఆంజనేయులు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు.ఈ సందర్భంగా మృతుల కుటుంబాలకు బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యం సహాయంగా అందజేశారు.ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య,బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత సూచనల మేరకు,ఈ సహాయక కార్యక్రమాన్ని ఆలేరు పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఎంఏ.ఎజాస్ సమన్వయంతో నిర్వహించారు.కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి,వారి బాధను పంచుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీర్ల ఫౌండేషన్ ఎల్లప్పుడూ సామాజిక సేవలో ముందుంటుంది. కష్టసమయంలో ప్రజల పక్కనే ఉంటాం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎగ్గిడి శ్రీశైలం,ఆలేరు పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మల్లెల శ్రీకాంత్,కలకుంట్ల లోకేష్,జూకంటి సంపత్,జెట్ట సిద్దులు,మర్రెడ్డి వెంకట్ రెడ్డి,కొన్నే మల్లేష్,సుక్క రామస్వామి,సుధాకర్,ఎగ్గిడి ఉప్పలయ్య,7వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్ఛార్జ్ కాసుల భాస్కర్,ఎండి.జావిద్, పాము శివ, వెళ్ళ నవీన్, ఎగ్గిడి ప్రవీణ్, కంకల బాలరాజు, రేగు ఉపేందర్, సాగర్, కంకల లింగుస్వామి తదితరులు పాల్గొన్నారు.



## పశువైద్యశాల తొర్రూరు అధికారుల నిర్లక్ష్యం మూలాన 2 సంవత్సరాల గేదె దున్న చనిపోవడం జరిగింది

తొర్రూరు నవంబర్ 03(నిజం చెప్పుతాం) మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం ఖానాపురం గ్రామం ఎస్సీ కాలనీకి చెందిన బచ్చలు సోమయ్య సుమారు 20 వేల రూపాయల విలువగల దున్న ఆకస్మాత్తుగా ఈ రోజు ఉదయం జబ్బున పడడం జరిగింది .కావున తొర్రూరు పశువైద్య శాల కు సుమారుగా 2.30 నిముషములకు తెలుకక రావడం జరిగింది .అధికారులు కనీసం ముట్టుకోవడం లేదు కనీస ట్రీట్మెంట్ కూడా చేయలేదు మా సర్వీస్ ఏరియా కాదు మేము ట్రీట్మెంట్ చేయమని ట్రీట్మెంట్ చేయకపోవడం



మూలాన సుమారుగా 20 వేల రూపాయలు విలువ గల దున్న కుర్ర చనిపోవడం జరిగింది ఇటువంటి నిలక్ష్యపు పశువైద్య అధికారులను తక్షణమే విధులనుండి తొలగించాలని నాకు జరిగిన అన్యాయం మరే ఇతర రైతుకు జరగవద్దని,పశువులకు వచ్చే వ్యాధులను ముందస్తు టీకాలు వేసి వాటిని కాపాడాలని, పశువైద్య అధికారుల గ్రామ గ్రామ నా తిరిగి రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని వేడుకుంటున్నాను.

## ఊర్కొండ పేటలో 600 మీటర్ల సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన.... ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి

జడ్చర్ల నవంబర్ 3 (నిజం చెపుతాం)ప్రజా మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత – ఎమ్మెల్యే శ్రీ పబ్బతి ఆంజనేయస్వామి దేవాలయాన్ని, దర్గాను దర్శించిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డిఊర్కొండ పేటఆంజనేయస్వామి దేవాలయాన్ని మరియు దర్గాను సోమవారం అనిరుధ్ రెడ్డి దర్శించుకున్నారు. అనంతరం గ్రామ అభివృద్ధి కార్యక్రమాల భాగంగా 600



మీటర్ల పొడవు గల సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ం గ్రామాల అభివృద్ధి, ప్రజా సౌకర్యాల మెరుగుదల తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని, ప్రతి గ్రామంలో రోడ్లు, లైటింగ్, నీటి సదుపాయాల వంటి మౌలిక వసతుల అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు.

## వరి పంటను పరిశీలించిన శాస్త్రవేత్తలు...

**- నకిలీ విత్తనాలతో నష్టం వచ్చిందని**
**- రాములతండా ,చిర్రకుంటా గ్రామల రైతులు ఫిర్యాదు**

గూడూరు ప్రతినిధి నవంబర్ 03 నిజం చెబుతాం గూడూరు మండలం, లో వరి పంట తాలు రావడంతో వ్యవసాయశాఖ ఉన్నతాధికారులకు పోనుగోడు, రాములుతండ,చిర్రకుంటా తండాల బాధిత రైతులు నకిలీ విత్తనాల ఇచ్చి మోసం చేశారని గూడూరు మండల వ్యవసాయ శాఖ అధికారి అబ్దుల్ మాలిక్ కు ఫిర్యాదు చేశారు. ఈ విషయం పై వ్యవసాయ శాఖ అధికారి జిల్లా అధికారులకు సమాచారం ఇవ్వడంతో స్పందించిన కృషి విజ్ఞాన మల్యాల వ్యవసాయ విశ్వవిద్యాలయానికి చెందిన శాస్త్రవేత్తలు డాక్టర్ దిలీప్, క్రాంతి లు పొనుగోడు, రాములు తండా, చిర్రకుంటతండ గ్రామాల ఉన్న వరిపంట పొలాన్ని సందర్శించారు. ఈ సం దర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ.. వరి పంట ను పూర్తిగా



పరిశీలించామన్నారు. ఈ సందర్భంగా వారు రైతులతో మాట్లాడుతూ హైదరాబాద్‌కు నివేదికను అందజేసి, ఈ సిడ్స్ పై పరిశోధన చేసి రైతుకు న్యాయం జరిగేలా ప్రయ త్నం చేస్తామన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ సహయ సంచాలకులు మురళి,గూడూరు మండల వ్యవసాయ శాఖ అధికారి అబ్దుల్ మాలిక్ తో పాటు స్థానిక రైతులు పాల్గొన్నారు

## ఆసుపత్రి సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ కి వినతి పత్రం అందించిన బిఆర్ఎస్ నేతలు

జయశంకర్ భూపాలపల్లి(నిజం న్యూస్)నవంబర్ 3: భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని సందర్శించి అక్కడ ఉన్నటువంటి సమస్యలపై జిల్లా కలెక్టర్ మరియు హాస్పిటల్ సూపరిటెండెంట్ ని సమస్యలను పరిష్కరించాలని కోరిన విషయం అందరికీ విధితమే, అయినప్పటికీ నేటికి వారం రోజులు గడుస్తున్నా హాస్పిటల్ యొక్క సమస్యలు పెరుగుతున్నాయి తప్ప వాటి పరిష్కారం కావడం లేదని సోమవారం జిల్లా కలెక్టర్ సమక్షంలో నిర్వహిస్తున్న గ్రీవెన్స్ సెల్ లో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి హాస్పిటల్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వ్రాసిన వినతిపత్రంను భూపాలపల్లి పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కటకం



జనార్దన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి కలెక్టర్ కి అందజేశారు.

## పలిమెల, మహా ముత్తారాం మండలాల్లో ఈ నెల 8 నుండి 15 వరకు సివిల్ సర్వీసెస్ అధికారుల పర్యటన

**- అధికారులకు సూచించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

జయశంకర్ భూపాలపల్లి (నిజం న్యూస్) నవంబర్ 3: భూపాలపల్లి ఐడిఓసి కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముస్సోరి నుండి మొత్తం 12 మంది సివిల్ సర్వీసెస్ అధికారులు పర్యటన నిమిత్తం జిల్లాకు రానున్నారని, పలిమెల, మహా ముత్తారం మండలాల్లో వసతి, భోజన సౌకర్యాలు ముందస్తుగా సిద్ధం చేయాలని సూచించారు. మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల పరిశీలన ఉంటుందని సంబంధిత శాఖలు విభాగాలవారీగా నోట్స్ సిద్ధం చేయాలని సూచించారు. గ్రామాల ఫీల్డ్ విజిట్ అనంతరం అధికారులు పర్యటనపై ఫీడ్ బ్యాక్, పవర్‌పాయింట్ ప్రజెంటేషన్



కోసం నివేదికలను తయారుచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డీఓ రవి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## బస్సు ప్రమాదంలో మరణించిన వారికి ప్రగాఢ సానుభూతి మరియు సంతాపం తెలియజేసిన మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్

జడ్చర్ల నవంబర్ 3 (నిజం చెపుతాం)రంగారెడ్డి జిల్లాలోని చేవెళ్ల మండలం పరిధిలో ఉన్న మిర్జాగూడ గ్రామం వద్ద చోటుచేసుకున్న ఘోర బస్సు ప్రమాదం యావత్ ప్రాంతాన్ని తీవ్ర విషాదంలో ముంచెత్తింది. ఈ దుర్ఘటనలో మొత్తం 20 మంది కీ పైగా అమాయక ప్రాణాలు అకాల మృత్యువాత పడ్డాయి. మృతుల కుటుంబాలలో తీవ్ర విషాదం అలుముకుంది. ఈ హృదయ విదారక ఘటన గురించి సమాచారం అందుకున్న మాజీ శాసనసభ్యులు ఎర్ర శేఖర్ తీవ్ర మనస్థాపానికి గురయ్యారు. ప్రమాదం జరిగిన తీరు, ప్రాణాలు కోల్పోయిన వారి వివరాలు



తెలుసుకుని ఆయన తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. మరణించిన వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ఈ దుర్భర పరిస్థితులను తట్టుకునే శక్తిని ఆ భగవంతుడు ప్రసాదించాలని ఆయన ఈ ఘటన తనను వ్యక్తిగతంగా ఎంతగానో ప్రభావితం చేసిందని, బాధిత కుటుంబాలకు అండగా నిలవాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.

## రైతులెవరూ ప్రైవేటు వ్యక్తులకు పత్తిని అమ్ముకుని నష్టపోవద్దు

**- సీసీఐ కేంద్రాల్లోనే రైతులు పండించిన పత్తికి మద్దతు..**
**- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

జయశంకర్ భూపాలపల్లి,చిట్యాల(నిజం న్యూస్)నవంబర్ 3: రైతులెవరూ ప్రైవేటు వ్యక్తులకు పత్తిని అమ్ముకుని నష్టపోవద్దని, సీసీఐ కేంద్రాల్లోనే రైతులు పండించిన పత్తికి కనీస మద్దతు ధర లభిస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం చిట్యాల శివారులోని శ్రీ బాలమురుగన్ ఇండస్ట్రీస్ కాటన్ మిల్లులో సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... సీసీఐ కొనుగోలు కేంద్రంలో ప్రైవేట్ వ్యాపారులను ప్రోత్సాహించవద్దని, బయ్యర్ మాత్రమే మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయాలని సూచించారు. రైతులు పండించిన పత్తిని సీసీఐ కేంద్రాలకు తెచ్చే ముందు తేమ లేకుండా ఉండేలా



జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. సీసీఐ కేంద్రాల్లో పత్తిని విక్రయించాలంటే తప్పనిసరిగా కిసాన్ యాప్ ద్వారా స్లాట్ బుక్ చేసుకోవాలని పేర్కొన్నారు. సీసీఐ కేంద్రాల్లో రైతులకు సరిపడ వసతులు కల్పించాలని సంబంధిత శాఖల అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. పత్తి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## కార్మికులు చనిపోతే న్యాయం చేయమని అడిగితే అక్రమ కేసులు పెటారు

**- పెరుగు కుమార్ రేషపల్లి నవీన్**

మహబూబాబాద్, నవంబర్, 03,టౌన్ రిపోర్టర్ (నిజం న్యూస్) కోర్టుకు హాజరైన సిపిఐ, ఏఐటీయూసీ,కాంగ్రెస్ టిఆర్ఎస్ బిజెపి నేతలు నాడు మాజీ ఎమ్మెల్యే ఇంటిపై పెయింటింగ్ పనిచేస్తూ ప్రమాదవశాత్తు మరణించిన రాజస్థాన్ వలస కార్మికుడు మరియు భూముల వీరన్న కార్మికుల పక్షాన న్యాయం చేయాలని మాజీ ఎమ్మెల్యే ఇంటి ముందు ఆందోళన చేస్తే ఆదుకోకుంట నే కాకుండా అక్రమంగా కేసులు పెట్టించారని సిపిఐ పట్టణ కార్యదర్శి ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రేషపల్లి నవీన్ అన్నారు కార్మికుల కోసం చేసిన ఆందోళనలో భాగంగా నేడుకోటుకు హాజరవ్వడం జరిగింది ఈ సందర్భంగా పెరుగు కుమార్, రేషపల్లి నవీన్ లు మాట్లాడుతూ నాడు నాడు ప్రమాదం జరిగి మరణిస్తే ఇంటి యజమాని మాజీ ఎమ్మెల్యే పట్టించుకోలేదు అన్నారు కార్మికుల పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన చేస్తే నాడు




అక్రమంగా కేసులు పెట్టారని కోర్టుల చుట్టూ తిప్పుతున్నారన్నారు ప్రభుత్వం స్పందించి అక్రమ కేసులను ఎత్తివేయాలని కోరారు మంద శంకర్ కొత్త ఇంద్రారెడ్డి శ్రీనివాస్ రంగయ్య రాజమౌళి కోర్టుకు హాజరైనారు.ం

## రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి

**-ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కమిటీ సభ్యులు ఎం.డి. అమీర్**
**- స్కాలర్షిప్ విడుదల చేయాలని తొర్రూర్ లో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయ ముట్టడి**

తొర్రూరు టౌన్ నవంబర్ 03 (నిజం చెప్పుతాం)తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న 8500 కోట్ల పెండింగ్ స్కాలర్షిప్ మరియు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా నాయకులు ఎండి అమీర్ డిమాండ్ చేశారు.. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా తొర్రూర్ డివిజన్ కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయ ముట్టడి చేయడం జరిగింది ఈ సందర్భంగా ఎం.డి. అమీర్ మాట్లాడుతూ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ మరియు రియంబర్స్మెంట్ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు.. ప్రజా పాలనలో చదువుకోడానికి నిద్ర లేక బిగ్ షాట్ అనేది దిక్కుని మండిపడ్డారు ...పెండింగ్ లో స్కాలర్షిప్ మరియు రియాంబర్స్మెంట్ ఉండడంవల్ల పేద విద్యార్థులకు చదువు అందని ద్రాక్షగా మారిందని విమర్శించారు..




ప్రైవేట్ కళాశాలలో స్కాలర్షిప్లు విడుదల కాకపోవడం వల్ల విద్యార్థుల దగ్గర నుండి బలవంతంగా వసూలు చేస్తున్నారని అన్నారు.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు విద్యార్థులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.. లేనియెడల రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పే విధంగా విద్యార్థులు వ్యవహరించాల్సి ఉంటుందని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో తొర్రూర్ మండల అధ్యక్ష కార్యదర్శులు సూరారపు బన్నీ, మహేష్ తొర్రూరు మండల కమిటీ సభ్యులు కార్తీక్, సమీర్, అభి,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో బీసీ కులాలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి

తొర్రూరు నవంబర్ 03 (నిజం చెప్పుతాం) ఈరోజు తొర్రూర్ మండల బి సి కులాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో స్థానిక తాసిల్దార్ గడీల శ్రీనివాస్ కి వినతి పత్రం ఇవ్వనైనది. తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం విద్య ఉద్యోగాలు స్థానిక సంస్థలు రిజర్వేషన్ బిల్లులు 9వ షెడ్యూల్లో తేదీల్లో చేర్చి మరియు కామారెడ్డి డిక్లరేషన్ అమలుపరచాలని నేడు తాసిల్దార్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది నేటికి రాష్ట్రంలో బీసీలు అట్టడుగునా జీవిస్తున్నటువంటి పరిస్థితిలలో రాష్ట్ర ప్రభుత్వము ప్రకటించినటువంటి 20వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తామని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ 9200 కోట్లు మాత్రమే ప్రకటించి అందులో 2068 కోట్లు మాత్రమే నేటికీ ఖర్చు ఏం జరిగింది రాష్ట్రంలో అధిక జనాభాలైన బీసీలకు ఏమాత్రం ఖర్చు చేస్తే ఏ విధంగా అభివృద్ధి చెందుతుంది వెంటనే రాష్ట్ర ప్రభుత్వము తగిన విధంగా డబ్బులు కేటాయించి రాష్ట్రంలో బీసీల కొరకు ప్రత్యేకంగా ప్రత్యేక నిధులు కేటాయించాలని డిమాండ్ చేయడం జరిగింది. కామారెడ్డి డిక్టరేషన్లో ప్రభుత్వం బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేసే ప్రతి సంవత్సరం 20,000 కోట్లు ఖర్చు చేస్తామని ప్రకటించిన మొదటి సంవత్సరంలో 9200 కేట్లలో కేవలం 2000 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు ఈ సంవత్సరం కూడా ఖర్చులు అలాగే ఉన్నాయి కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం బీసీల విద్య ఉపాధి హార్దిక అభివృద్ధి కోసం 40 వేల కోట్ల తక్షణమే అనగా ఆర్థిక సంవత్సరంలో ఖర్చు చేయాలని మరియు కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అన్ని ఆమెను పూర్తిస్థాయిలో అమలు చేయాలని



డిమాండ్ చేస్తా ఉన్నాం రాబోయే సీతకాల పార్లమెంట్ సమావేశాల్లో ఈ బిల్లులు తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం రాష్ట్రంలోని అన్ని నామినేటెడ్ పోస్టులు కమిషన్లు బోర్డులు మరియు సలహా మండలు 90 శాతం ప్రాతినిధ్యం ఇస్తున్న బీసీ ఎస్టీ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమం లో పాల్గొన్న సంఘ నాయకులు కొత్తూరు రమేష్ , కొడె యాకయ్య, దేవరకొండ శ్రీనివాస్, కొదునూరి సుధాకర్, అల్లా బాబు, పుప్పాల మధు, పూలపాటి సోమలింగం, బుర్రిసత్యం, సాదు రాములు, బుల్లి బుజ్జి మహేష్, బండారి మార్ కొండయ్య, భాష బోయిన పూర్ణచందర్, డొనుక ఐలయ్య, బత్తుల యాకయ్య, దొనికిల కుమారస్వామి, కస్తూరి పులేందర్, తదితరులు పాల్గొన్నారు.

## తాండూరుకు చెందిన ముగ్గురు అక్కాచెల్లెళ్ల దుర్మరణం

రంగారెడ్డి జిల్లాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం రెండు కుటుంబాల్లో అంతులేని విషాదాన్ని నింపింది. ఈ దుర్ఘటనలో వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణానికి చెందిన ముగ్గురు అక్కాచెల్లెళ్లు సహా మొత్తం నలుగురు యువతులు ప్రాణాలు కోల్పోయారు. ఈ వార్త తెలియడంతో తాండూరు పట్టణంలో విషాద ఛాయలు అలముకున్నాయి. తాండూరులోని గాంధీనగర్‌కు చెందిన ఎల్లయ్య గౌడ్ కుమార్తెలు తనూష, సాయి ప్రియ, నందిని ఈ ప్రమాదంలో మృతిచెందారు. ఈ ముగ్గురూ హైదరాబాద్‌లోని కోఠి మహిళా కళాశాలలో విద్యనభ్యసిస్తున్నారు.

# వరద బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన జనసేన నాయకుడు దార్ల జానుబాబు

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా(కె. గంగవరం)చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో.. నవంబర్ 3..నిజం చెపుతాం న్యూస్..అంబేడ్కర్ కోనసీమ జిల్లా కె. గంగవరం మండలం బాలాంత్రం గ్రామంలో మొంథా తుఫాన్ తీవ్ర ప్రభావాన్ని చూపింది. తుఫాను ప్రభావానికి గ్రామంలో కొంతమంది నిత్యవసర వస్తువులు అందుబాటులో లేక ఇబ్బందికి గురవుతున్నారు. ఈ నేపథ్యంలో గ్రామానికి చెందిన జనసేన పార్టీ గ్రామ అధ్యక్షుడు, యువనేత,దార్ల జానుబాబు తుఫాన్ బాధితులకు సోమవారం తన సొంత



నిధులతో నిత్యవసర వస్తువులు అందజేశారు. ఈ సందర్భంగా జానుబాబు మాట్లాడుతూ... సీఎం చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పిలుపుమేరకు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా తుఫాను బాధితులు జానుబాబుకి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో స్థానికకూటమి నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ ఆశయ సాధనకు నడుం బిగించాలి-మంత్రి సుభాష్

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్ జిల్లా బ్యూరో..నవంబర్ 3... నిజం చెపుతాం న్యూస్ స్వర్గీయ ఎన్టీఆర్ ఆశయాలే నేటి యువతకు స్ఫూర్తని, ప్రజలే దేవుళ్ళు సమాజమే దేవాలయంగా భావించి పరిపాలనలో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చిన ఎన్టీఆర్ అందరికీ ఆదర్శప్రాయుడని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. రామచంద్రపురం కొత్తూరులో నూతనంగా ఏర్పాటు చేసిన నందమూరి తారక రామారావు కాంస్య విగ్రహాన్ని ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్,అనపర్తి ఎమ్మెల్యే నల్లమెల్లి రామకృష్ణారెడ్డి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ, మాజీ ఎంపీ చంద్రు శ్రీహరి చౌదరి, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత రాయ్, నియోజకవర్గ పరిశీలకులు కాకినాడ రామారావు తదితర నాయకుల సమక్షంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ను స్థాపించి రాష్ట్ర రాజకీయాల్లో పెను మార్పులు తీసుకొచ్చి, తెలుగు వారి కీర్తిని, గౌరవాన్ని ప్రపంచానికి సాటి చెప్పిన ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, విశ్వ విఖ్యాత నట సార్వభౌమ, పద్మశ్రీ నందమూరి తారక రామారావు ఆశయ సాధనలో నేటితరం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. పేదల పెన్నిధిగా, అందరి అన్నగా స్వర్గీయ ఎన్టీఆర్ తీసుకొచ్చిన సంస్కరణలు చిరస్మరణీయమని అన్నారు. ఆ మహనీయుని స్మరించుకుంటూ విగ్రహం ఏర్పాటు చేయడం అభినందనీయమని స్థానిక సీనియర్ నాయకులు గరికపాటి సూర్యనారాయణ, గ్రామ పెద్దలను మంత్రి సుభాస్ ప్రత్యేకంగా అభినందించారు. ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్,ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి లు మాట్లాడుతూ పేదలకు కిలో రెండు రూపాయలకే బియ్యం, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించడం గొప్ప నేత అన్నారు. కూటమి పార్టీ



సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన రంజక పాలన అందిస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాలు అమలు చేసిన ఎన్టీఆర్ సేవలు చిరస్మరణీయమన్నారు. పేదల పెన్నిధిగా, అందరికీ అన్నగా రాష్ట్ర ఖ్యాతిని ప్రపంచ దేశాల్లో ఇనుమడింప చేశారన్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గని కృష్ణ, మాజీ ఎంపీ చుండూరు శ్రీహరి చౌదరి లు మాట్లాడుతూ నందమూరి తారకరామారావు స్ఫూర్తితో ఆయన ఆశయాలు కొనసాగించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుంది అన్నారు. అభివృద్ధి సంక్షేమం సమపాళ్లలో చేపడుతూ ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన ఘనత కూటమి ప్రభుత్వాన్నిదన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు గరికపాటి సూర్యనారాయణ, కొమరిన వీర్రాజు, ఉండవెల్లి శివ, కొత్తపల్లి శ్రీనుబాబు, చందమామ వాసు, కవల నానాజీ, కంచుమర్తి బాబురావు, నారపురెడ్డి బలరాం, దంగేటి గౌరీ శంకర్, వీరబాబు, అధిక సంఖ్యలో అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

# వైసీపీ నుండి 30 మంది జనసేన పార్టీలోకి ఆహ్వానం

కాకినాడ, నవంబర్ 3 (నిజం ప్రతినిధి): కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ చేస్తున్న నియోజకవర్గ అభివృద్ధికి , జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ తీసుకునే నిర్ణయాలకు ఆకర్షితులై కాకినాడ రూరల్ మండలం తిమ్మాపురం గ్రామం లోని రేపాక గార్డెన్స్ కి చెందిన వైసీపీ పెద్దలు సుమారు 30 మంది సోమవారం రేపాక గార్డెన్స్ అధ్యక్షులు సిహెచ్ ఎస్ వి రమణమూర్తి ఆధ్వర్యంలో తిమ్మాపురం గ్రామ జనసేన పార్టీ సీనియర్ నాయకులు మాదారపు తాతాజీ అధ్యక్షతన రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ సమక్షంలో జనసేన పార్టీ లో చేరడం జరిగింది.వీరందరికి జన సేన పార్టీ కండువాలు వేసి పార్టీ లోకి సాధారంగా ఆహ్వానం పలికారు.. చేరిన వారిలో రేపాక గార్డెన్స్ అధ్యక్షులు సిహెచ్ఎస్ వీ రమణ మూర్తి పాలిక ఏడుకొండలు, నిమ్మల గంగాధర్, జయప్రకాష్,



శ్రీనివాస్ గ, శాస్త్రీ, కోటిపల్లి రాజశేఖరం,కొండపల్లి సూర్యనారాయణ, తుమ్మల సత్యానందం తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు, పెద్దలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# మోహన్ డిగ్రీ కళాశాల ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు పి ఓసి ఎస్ ఓ యాక్ట్ పై అవగాహన....

కాకినాడ జిల్లా, కాకినాడ రూరల్, నవంబర్ 3 (నిజం ప్రతినిధి): కాకినాడ రూరల్ మోహన్ డిగ్రీ కళాశాల ఎన్ ఎస్ ఎస్ విద్యార్థి విభాగం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పిల్లల దుర్వినియోగం, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి వివరించారు. విద్యార్థులు ఎవరితో ఎలాగా మెలగాలో వివరించారు. పిల్లలపై జరిగే అత్యాచారాలు వాటిపై తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి విద్యార్థులకు ఎన్ ఎస్ ఎస్ విద్యార్థి విభాగం వివరించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులతో పాటు కళాశాల ప్రిన్సిపల్ వి. రాంబాబు, మరియు ఎన్ ఎస్ ఎస్ పి ఓ కె.వి రమణ పాల్గొనడం జరిగింది.




# "మొంతా"తుపానుతో పంటలకు అపార నష్టం



## - చింతపల్లిలో పంట పొలాలను పరిశీలించిన మాజీ శాసనసభ్యులు సత్తి

నిజం పత్రిక స్పెషల్ బ్యూరో (కాకినాడ జిల్లా):కాకినాడ జిల్లా,అనపర్తి నియోజకవర్గం, పెదపూడి మండలం చింతపల్లి గ్రామంలో 'మొంథా' తుఫాను ప్రభావంతో పంట పొలాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఈ నేపథ్యంలో రైతుల పరిస్థితిని తెలుసుకునేందుకు అనపర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి చింతపల్లి గ్రామాన్ని సోమవారం సందర్శించారు.రైతులతో మాట్లాడి పంట నష్టంపై వివరాలు అడిగి తెలుసుకొన్నారు."మొంతా" తుపాను ప్రభావంతో రైతులు వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను మాజీ శాసన సభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డికి వివరించారు. రైతుల పంట నష్టాన్ని అంచనా వేసి, తగిన పరిహారం అందించేలా ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్‌సీపీ శ్రేణులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# మాజీ మంత్రి కన్నబాబు వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చిన -టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి వర్మ

## - టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ,పిఠాపురం టిడిపి ఇంఛార్జి వర్మ కామెంట్స్

కాకినాడ, నవంబర్ 3 (నిజం ప్రతినిధి):కన్నబాబు రామాయణం భారతం చాలా చక్కగా చెప్పుతున్నారు.వ్యవసాయ శాఖ మంత్రిగా మీరు, సీఎంగా జగన్ రాష్ట్రానికి ఏం వెలగబెట్టారో చెప్పాలి.విపత్తుల సమయంలో జగన్ ఎప్పుడైనా పర్యటించాడా?.గాలిలో తిరగడం తప్ప ఏం చేశాడు.కష్టం వస్తే చంద్రబాబు 5 నిమిషాల్లో అక్కడ ఉంటున్నాడు.గత టిడిపి ప్రభుత్వంలో వరికి ఇచ్చే నష్టపరిహారం 20 వేలు ను మీ ప్రభుత్వంలో 15 వేలు చేసింది ఎవరు.మీరు ఇచ్చే 15 వేలను చంద్రబాబు 25 వేలు చేశారు.బీమాకు ప్రీమియం కట్టామని గతంలో అబద్ధాలు చెప్పారు.చంద్రబాబు అసెంబ్లీలో ప్రశ్నిస్తే 590 కోట్లు ఇచ్చారు.డబ్బులు ఇవ్వకుండానే జీవో ఇచ్చిన ఘనత మీది.మీ ప్రభుత్వంలో ఐదు ప్రకృతి విపత్తులు వచ్చాయి, 60 లక్షలు ఎకరాల్లో పంట నాశనం అయింది.30 వేల కోట్లు రైతుల నష్టపోతే మీరు ఇచ్చింది కేవలం 2 వేలు కోట్లు మాత్రమే.మొంథా తుఫాన్ ఇన్ ఫుట్ సబ్సిడీ 25వేలు చంద్రబాబు ఇస్తారు.మీ ప్రభుత్వంలో 48 లక్షలు మెట్రిక్ టన్నులు ధాన్యం కంటే ప్రస్తుతం 55.79 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొంటున్నారు.మీరు పెట్టిన 1600 కోట్లు ధాన్యం



బకాయిలు చంద్రబాబు ఇచ్చారు.మీరు అధికారంలో ఉన్నప్పుడు ధాన్యం కొన్న ఏడాది తర్వాత డబ్బులు ఇచ్చేవారు.. ఇప్పుడు 48 గంటల్లో ఇస్తున్నారు.ఎవరికి చిత్తశుద్ధి ఉందో ప్రజలు అర్థం చేసుకుంటున్నారు.చంద్రబాబు నిమిషంలో ఫీల్డ్ లో దిగాడు, జగన్ ప్యాలెస్ లో కూర్చున్నాడు.రిస్క్ చేసి చంద్రబాబు ఫీల్డ్ కి వచ్చారు.జగన్ ఇప్పటివరకు ప్యాలెస్ నుండి ఎందుకు బయటకు రాలేదు.కష్టంలో ఉన్నప్పుడు బయటకు వచ్చే వాడే నిజమైన రాజకీయ నాయకుడు.జగన్ ఇప్పుడు బయటికి వచ్చి ఏం మాట్లాడుతాడు.చంద్రబాబుకు జగన్ అభినందనలు తెలపాలి.

# ప్రముఖ ఆలయాల్లో భక్తుల భద్రత... సౌకర్యాల కల్పనపై ప్రత్యేక దృష్టి

**- కార్తీక మాసం రద్దీకి తగిన విధంగా ఏర్పాట్లు అవసరం**

**- ప్రముఖ క్షేత్రాలు అన్నవరం,పాదగయ,పిఠాపురం, పంచారామం,సామర్లకోటతోపాటు ఇతర ఆలయాల్లో ఏర్పాట్లపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించండి**

**- దేవాదాయ, పోలీస్, పంచాయతీరాజ్, మున్సిపల్, రెవెన్యూ శాఖలు సమన్వయంతో పని చేయాలి**

**- భక్తులకు అసౌకర్యం కలగకుండా క్యూ లైన్లు నిర్వహించాలి**

**- కాకినాడ జిల్లా యంత్రాంగానికి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ ఆదేశాలు**

నిజం పత్రిక స్పెషల్ బ్యూరో (కాకినాడ జిల్లా):పవిత్ర కార్తీక మాసం సందర్భంగా ప్రముఖ ఆలయాలకు భక్తుల రద్దీ పెరుగుతున్న నేపథ్యంలో కాకినాడ జిల్లా పరిధిలోని ప్రముఖ క్షేత్రాల్లో భక్తుల భద్రత, సౌకర్యాల కల్పనపై యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు.క్యూ లైన్ల నిర్వహణ, పారిశుధ్య నిర్వహణ, భద్రతాపరమైన అంశాలపై తగిన చర్యలు చేపట్టాలని,ఎక్కడా భక్తులకు అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు పాటించాలని జిల్లా కలెక్టర్, ఎస్పీలను ఆదేశించారు. కాకినాడ జిల్లా పరిధిలో ప్రముఖ శైవ క్షేత్రాలయిన సామర్లకోట కుమార భీమేశ్వరస్వామి ఆలయం, పిఠాపురం శ్రీ పాద గయ, అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామి ఆలయాలతోపాటు పలు ప్రధాన ఆలయాల్లో కార్తీక మాసంలో భక్తుల తాకిడి ఎక్కువగా ఉంటుందని,ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ముందుగానే ఏర్పాట్లు చేసుకోవాలని స్పష్టం చేశారు. సోమవారం మధ్యాహ్నం కాకినాడ జిల్లా కలెక్టర్, ఎస్పీతోపాటు వివిధ శాఖల జిల్లా అధికారులకు పుణ్య క్షేత్రాలు, దేవాలయాలలో ఏర్పాట్లపై దిశానిర్దేశం చేశారు. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "కాశీబుగ్గ ఘటన నేపథ్యంలో దేవాదాయ శాఖ ఆలయాల దగ్గర తగిన జాగ్రత్తలు తీసుకోవాలని,ప్రసిద్ధ క్షేత్రాలతో పాటు, ప్రైవేట్ వ్యక్తులు, సంస్థల నిర్వహణలో ఎన్ని ఆలయాలు ఉన్నాయో దేవాదాయ శాఖ అధికారులు నివేదిక సిద్ధం చేసి జిల్లా కలెక్టర్, ఎస్పీలకు తక్షణమే అందించాలని, అక్కడ కూడా రద్దీ విషయమై పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ నెల 5వ తేదీన కార్తీక పౌర్ణమి ఉన్నందున ఆ రోజు, ఆ తరవాతి రోజు ఉండే రద్దీని అంచనా వేసుకోవాలని, ముఖ్యంగా శని, ఆది, సోమవారాల్లో భక్తుల సంఖ్య ఊహించని విధంగా పెరుగుతోందని,ఆలయాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దేవాదాయ, పోలీసు, పంచాయతీరాజ్, మున్సిపల్, రెవెన్యూ శాఖలు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలన్నారు. భక్తుల రద్దీకి తగిన విధంగా ఆలయ ప్రాంగణంలో క్యూ లైన్ల నిర్వహణ ఉండాలని,క్యూ లైన్లపైన, ఆలయ పరిసరాల్లోనూ సీసీ కెమెరాలతో నిరంతర పర్యవేక్షణ వ్యవస్థ ఏర్పాటు చేయాలన్నారు. భక్తుల రద్దీకి తగిన విధంగా తాత్కాలిక మరుగు దొడ్లు ఏర్పాటు చేయడం, చెత్త పేరుకుపోకుండా పారిశుధ్య నిర్వహణను స్థానిక సంస్థల యంత్రాంగం చేపట్టాలని, భక్తుల రద్దీకి తగిన విధంగా ఆర్టీసీ బస్సులు నడపాలని,రద్దీ సమయాల్లో ఆయా క్షేత్రాల మీదుగా వెళ్లే జాతీయ రహదారులపై వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరిస్తూ ప్రమాదాలకు తావులేకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. రద్దీ ఎక్కువగా ఉండే రోజుల్లో ఆలయాల దగ్గర "మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని ఆయన అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు.

# భారత మహిళా జట్టు వరల్డ్ కప్ గెలిచిన సందర్బంగా మోడరన్ విద్యార్థినుల భారీ ర్యాలీ

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో.. నవంబర్ 3..నిజం చెపుతాం న్యూస్... ఆదివారం జరిగిన వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్ నందు ప్రత్యర్థి దక్షిణాఫ్రికాపై అద్భుతమైన విజయాన్ని సాధించి విశ్వవిజేతగా నిలిచిన భారత మహిళల జట్టుకు అభినందనలు తెలియజేస్తూ రామచంద్రపురంలో మోడరన్ జూనియర్ కాలేజ్ విద్యార్థినిలు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జయహో భారత్, కంగ్రాట్యులేషన్స్ టీం ఇండియా అని నినాదాలు చేస్తూ సందడి చేశారు. ఈ సందర్భంగా మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి.వి.రావు మాట్లాడుతూ... కెప్టెన్ హార్మన్ ప్రీత్ కౌర్ నాయకత్వంలో భారత మహిళల జట్టు అద్భుతమైన ప్రదర్శన కనపరిచిందని కొనియాడారు.ఆంధ్రప్రదేశ్ కు చెందిన ప్లేయర్ శ్రీ చరణి చక్కని ఆటతీరుతో ఆకట్టుకుందన్నారు.భారత మహిళల టీమ్ మొత్తం సమిష్టిగా ఆడి విశ్వవిజేతగా నిలవడంహర్షణీయమన్నారు.ఈ ఘన విజయం స్ఫూర్తితో విద్యార్థులు క్రీడలపై మక్కువ పెంచుకోవాలని జి. వి. రావు




పిలుపునిచ్చారు.అనంతరం ప్రిన్సిపాల్ సి.హెచ్. రాజేష్ మాట్లాడుతూ... భారత మహిళల క్రికెట్ టీమ్ మొట్టమొదటి వరల్డ్ కప్ సాధించడం ప్రతి భారతీయుడు కి గర్వకారణం అన్నారు.కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పి.ఎస్. ప్రకాష్,అకాడమిక్ అడ్వైజర్ సి.హెచ్.శ్రీనివాస్,మోడరన్ జూనియర్ కాలేజీ స్టాఫ్, విద్యార్థులు పాల్గొన్నారు.

# ద్రాక్షారామలో భక్తులకు మొక్కలు పంపిణీ చేసిన తాడాల విష్ణుచక్రవర్తి

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా(రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో.నవంబర్ 3..నిజం చెపుతాం న్యూస్ కడియం మండలంలోని బుర్రిలంక గ్రామానికి చెందిన ఈశ్వరీ ఫామ్ నర్సరీ యజమాని, టివిసి ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న చైర్మన్ తాడాల విష్ణు చక్రవర్తి కార్తీకమాసం పురస్కరించుకుని ద్రాక్షారామ శ్రీ మాణిక్యాంబ సమేత భీమేశ్వర స్వామి ఆలయం వద్ద భక్తులకు మొక్కలు పంపిణీ చేశారు.తులసి, కృష్ణ తులసి, మారేడు, జామ, నందివర్ధన,తదితరరకాల మొక్కలను కుటుంబ సభ్యులతో కలిసి భక్తులకు అందజేశారు. గత శివరాత్రి సమయంలో ఆయన శ్రీశైలంలో లక్ష మొక్కలను భక్తులకు పంపిణీ చేసిన విషయం అందరికీ తెలిసిందే. విజయవాడలో కనకదుర్గమ్మ ఆలయం వద్ద కూడా గతంలో రెండు లారీలు మొక్కలను పంపిణీ చేశారు. తాజాగా సోమవారం ద్రాక్షారామం ఆలయం వద్ద కార్తీకమాసం సందర్భంగా ఈ మొక్కలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో అసిస్టెంట్ కమీషనర్ అల్లు దుర్గా భవాని, యస్. వెంకన్న బాబు (సూపర్డెంట్) తాడాల కృష్ణ కుమార్, తాడాల అర్జున్,



కర్రి భీమశంకర్, కర్రి శివన్నారాయణ, ఆనాల రాజుబాబు, ధవలూరి సత్తిబాబు, సిద్ధా గోపాలకృష్ణ, సుంకర లక్ష్మీనారాయణ, తాడాల ఫణికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# బీసీల్లో చైతన్యం కోసమే నా పయనం

**- బీసీవై పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర యాదవ్.**

కాకినాడ, నవంబర్ 3 (నిజం ప్రతినిధి):అధికారం దక్కించుకునే నిమిత్తం ఓట్ల కోసం బీసీలను వినియోగించుకొని అధికారంలో వచ్చిన తర్వాత వారిని దూరంగా పెడుతున్న అన్ని రాజకీయ ప్రధాన పార్టీల వివక్షను బీసీలు గ్రహించాలని బీసీవై పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బోడె రామచంద్ర యాదవ్ అన్నారు రాష్ట్రంలో అధికారం కోసం బీసీలకు హామీలు ఇచ్చి గద్దెనెక్కిన తర్వాత వారిని దూరం పెడుతున్న పార్టీలకు బుద్ధి చెప్పాలని బీసీలకు పిలుపునిచ్చారు బీసీలలో రాజకీయ చైతన్యం మార్పు తెచ్చేందుకు తన కొనసాగి తన పయనం కొనసాగుతుందని రామచంద్ర యాదవ్ చెప్పారు. సోమవారం సాయంత్రం కాకినాడ రూరల్ ఇంద్రపాలెం గ్రామంలో బీసీ ప్రజా సంక్షేమ సంఘం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు వాసంశెట్టి రాజేశ్వరరావు స్వగృహానికి రామచంద్ర యాదవ్ వచ్చారు. ఈ సందర్భంగా ఆయనికి రాజేశ్వరరావు శాలువ కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 16 నెలలైనా బీసీల రక్షణ చట్టం తీసుకురాలేకపోయారన్నారు. ఏర్పాటుకు ఎటువంటి నిధులు ఖర్చు జరగదని తెలిసినా సీఎం చంద్రబాబు ఈ చట్టంపై దృష్టి సారించలేదన్నారు. కొందరు రాజకీయ నాయకులు బీసీలపై ఎస్సీ అట్రాసిటీ కేసులు నమోదు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలోగా పార్టీను బలోపేతం చేసి తర్వాత జరిగే సార్వత్రిక ఎన్నికలకు సిద్ధమవ్వడానికి పార్టీ క్యాడర్ను సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. 78ఏళ్ల నాటి నుండి బీసీ సమస్యల గురించి మాట్లాడుతున్నారే తప్పా వారి సమస్యలను తీర్చడానికి ఆయా పార్టీల నాయకులు శ్రద్ధ పెట్టలేదన్నారు. రాష్ట్రంలో రెండు ప్రధాన పార్టీలను దూరం పెట్టి బీసీలు రాజాధికారం సాధించుకోవడానికి తన వంతు ఎనలేని కృషి చేస్తానని అందుకు బీసీలందరూ సహకరించాలని రామచంద్ర యాదవ్ చెప్పారు. జిల్లా బీసీ ప్రజా సంక్షేమ సంఘం అధ్యక్షులు వాసంశెట్టి రాజేశ్వరరావు మాట్లాడుతూ బీసీలలో చైతన్యం పెంచేందుకు బోడే ఎంతో కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలపై అన్యాయంపై రామచంద్ర యాదవ్ పోరాటం అభినందనీయమని వాసంశెట్టి అన్నారు. ఈ సమావేశంలో నాయకులు కముజు నెహ్రు, గొంప శివకుమార్, తొర్లపాటి శీతల్, పెంకే వేణుగోపాల్, అనుసూరి సతీష్, అనుసూరి శివ, తాళ్లూరి శ్రీనివాస్, కొమ్మనబోయిన వెంకటేశ్వరరావు, మాచవరపు సోమేష్, మాసుమేను శ్రీరామ్, బీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అగ్ని ప్రమాదంలో దగ్ధమైన ఇంటిని పరిశీలించిన ఎమ్మెల్యే నల్లమిల్లి

నిజం పత్రిక స్పెషల్ బ్యూరో(కాకినాడ జిల్లా):కాకినాడ జిల్లా, పెదపూడి మండలం,అచ్చుతాపురత్రయం గ్రామంలో అగ్ని ప్రమాదంలో దగ్ధమైన శ్రీమతి వల్లూరి మసారమణి ఇంటిని సోమవారం అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణా రెడ్డి పరిశీలించారు.ఈ సందర్బంగా వారి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉ%శీ%టు%శీ%దని భరోసానిచ్చారు.ఏపీ త్రయం గ్రామ టిడిపి నాయకుల సౌజన్యంతో 2000/- రూపాయలు,25 కేజీల బియ్యం వారి కుటుంబానికి ఆయన అందచేశారు.ఈ కార్యక్రమంలో పెదపూడి మండలం కూటమి నాయకులు, ఏపీ త్రయం గ్రామ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పీజీఆర్ఎస్ కు 571 అర్జీలు..

కాకినాడ, నవంబర్ 3 (నిజం ప్రతినిధి) సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో జరిగిన జిల్లా స్థాయి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమానికి 571 అర్జీలు వచ్చాయి. ఈ పీజీఆర్ఎస్ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ ఎన్వీవీ సత్యనారాయణ, కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఎన్.శ్రీధర్, ఎస్ఎస్ఏ ఏపీవో పి.వేణుగోపాల రావు, కేఆర్ఆర్సీ ఎస్డీసీ జి.రత్నమణి, సీపీవో పీ. త్రినాథ్బీ డీపీవో వి.రవికుమార్ లతో కూడిన అధికారుల బృందం కాకినాడ చుట్టు పక్కల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులను, అర్జీలను స్వీకరించారు.ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం సమగ్రమైన విచారాణ చేపట్టి తగిన పరిష్కారం అందించాలని అధికారులను ఆదేశించారు. బియ్యం కార్డు మంజూరు, కార్డు లలోని పేర్లు మార్పులు చేర్పులు, పింఛన్లు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, ఇళ్ల స్థలాలు, భూమి వివరాలు ఆన్ లైన్లో నమోదు, రీ సర్వే, ఆక్రమణలు తొలగింపు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుద్ధ్యం, ఆటో డ్రైవర్ల సేవలో వంటి అంశాలపై ఈ కార్యక్రమంలో అర్జీలు అందాయి. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమానికి రాలే ని అర్జిదారులు తమ అర్జీలను వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చు. అర్జీ దార్లు వారి యొక్క అర్జీల యొక్క స్థితి తెలుసుకోవడానికి 1100 కి నేరుగా ఫోన్ చేసి తెలుసుకోవచ్చు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.



# ఔట్సోర్సింగ్ ఉద్యోగుల ఆత్మీయ సభ

**- జిల్లా అధ్యక్షుడు భరత్,జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటి వినోద్ సాగర్**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 03 (నిజం చెపుతాం)వనపర్తి జిల్లా అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ సమావేశము ఈరోజు వనపర్తి పాలిటెక్నికల్ కాలేజీ ఆవరణలో జిల్లా అధ్యక్షులు భరత్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటి వినోద్ సాగర్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నవంబర్ 9 వ తారీఖున ఆదివారం ఉదయం 10 గంటలకు మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో ఉమ్మడి జిల్లా అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల ఆత్మీయ సభ నిర్వహించనున్నారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి.చిన్నారెడ్డి ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండం సార్ హాజరవుతున్నారు. ఇందులో ముఖ్యమైన డిమాండు ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయడము మరియు సమాన పనికి సమాన వేతనము అవుట్సోర్సింగ్ ఏజెన్సీని రద్దు చేయడం ఉద్యోగ భద్రత కల్పించడం తదితర డిమాండ్లపై ఈ సభను నిర్వహిస్తున్నాము కనుక వనపర్తి జిల్లాలోని ప్రతి ఔట్సోర్సింగ్ ఉద్యోగి ఈ సభకు హాజరై విజయవంతం చేయాలని అవుట్సోర్సింగ్ ఉద్యోగుల ఐక్యతను,బలాన్ని కనపర్చాలని చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో ధర్మ, రఘు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి ఫిర్యాదులు పరిష్కరించండి



**- అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్**

**- అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 03 (నిజం చెపుతాం)సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం, డిప్యూటీ కలెక్టర్లు శ్రావ్య, రంజిత్ తో కలిసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ప్రజావాణి సహా సీఎం ప్రజావాణి నుంచి వచ్చే ఫిర్యాదు లు, సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు.నేడు ప్రజావాణికి మొత్తం 38 ఫిర్యాదులు వచ్చాయి.ప్రజల ఫిర్యాదులు సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని అధికారులను సూచించారు.ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీ

# గెలవడం ఖాయం



**- గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 03 (నిజం చెపుతాం)రాబోయే వారం రోజులు చాలా కీలకం, మరింత పక్కా ప్లాన్ తో ప్రచారాన్ని ఉధృతం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి,టిపిసిసి ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశానుసారం ఈ రోజు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా నవీన్ యాదవ్ గెలుపు కోసం బోరబండ డివిజన్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించిన జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతు రావు తో కలిసి ఇంటింటా ప్రచారం చేశారు.. ఈ సందర్భంగా సరితమ్మ మాట్లాడుతూ ప్రభుత్వసౌంక్షేమ పథకాలను జనంలోకి బలంగా తీసుకెళ్లాలని,బీఆర్ఎస్ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు..



# విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు






**- న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి,సీనియర్ సివిల్ జడ్జ్ వి.రజని**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 03 (నిజం చెపుతాం)విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలి అని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్ వి.రజని అన్నారు. సోమవారం వనపర్తి జిల్లాలోని మరికుంట ప్రాంగణంలో ఉన్న రేడియంట్ పాఠశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి రజని విద్యార్థులకు బాల్య వివాహాల నిషేధ చట్టం, బాల కార్మికుల నిర్మూలన చట్టం, ఉచిత మరియు నిర్బంధ విద్యా హక్కు చట్టం మరియు ఫోక్స్ చట్టం మరియు సైబర్ క్రైమ్స్ గురించి తెలియజేశారు. అదేవిధంగా మహిళలకు, చిన్నపిల్లలకు, షెడ్యూల్ ట్రైబ్స్, షెడ్యూల్ క్యాస్ట్, వయోవృద్ధులకు, మతి స్థిమితం లేని వారికి, సామూహిక విపత్తు మరియు మానవ అక్రమ రవాణా బాధితులకు ఉచిత న్యాయ సహాయం అందిస్తామని తెలియజేశారు. ఉచిత న్యాయ సలహాల కొరకు ఎన్ ఏ ఎల్ ఎస్ ఏ 15100 టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించవచ్చు అని తెలియజేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రఘు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తిరుమలేష్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# వనపర్తి జిల్లాను మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే ధ్యేయం





**- అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 03 (నిజం చెపుతాం)సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లాస్థాయిహానార్కోటిక్ కమిటీ సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జిల్లాలో ఇప్పటి వరకు ఉన్న గంజాయి రవాణా, గంజాయి సాగు కేసులు, మాదక ద్రవ్యాలు వాడుతున్న వారి కేసులపై ఆరా తీయగా డిఎస్పీ వెంకటేశ్వర్లు వివరాలు తెలిపారు. 2025 సంవత్సరంలో ఇప్పటివరకు ఎనిమిది కేసులు నమోదైనట్లు తెలిపారు.స్పందించిన అదనపు కలెక్టర్ జిల్లాలోహాంజాయి, ఇతర మాదక ద్రవ్యాలు ఉత్పత్తి చేయడం కానీ వినియోగించడం కానీ జరుగకుండా కట్టుదిట్టమైన నిఘాహాపెట్టాలని సూచించారు. గంజాయి సాగు పైహ్యవసాయ విస్తర్ణాధికారుల ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.హాసాగును గుర్తించాల్సిన బాధ్యత ఏ.ఈ.ఒ ల పై ఉందన్నారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో, కళాశాలల్లో యాంటి డ్రగ్ కమిటీలు ఏర్పాటు చేసి విద్యార్థులకు మాదక ద్రవ్యాల వినియోగం వల్ల వచ్చే అనర్థాల పై అవగాహన కల్పించాలన్నారు. మాదక ద్రవ్యాలు వినియోగించే వారిపై, సరఫరా చేసే వారిపై, గంజాయి పండించే వారిపై స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇటీవల శిక్షణ పొందినపోలీస్ శునకాల ద్వారా మాదక ద్రవ్యాలను గుర్తించేందుకు అనుమానం ఉన్న ప్రతి చోట తనిఖీలు చేయాలన్నారు. అదేవిధంగా జిల్లాలోని కల్లు దుకాణాలపై నిఘా ఉంచాలని, మైనర్లకు చిన్న పిల్లలకు కల్లు ఇవ్వకుండా దుకాణదారులకు సూచన చేయాలన్నారు. కల్లు లో అల్ప్రాజోలం అనే మత్తు పదార్థం వినియోగాన్ని కట్టడి చేయాలన్నారు. సంబంధిత శాఖలన్నీ సమన్వయంతో కలిసికట్టుగా పనిచేస్తే జిల్లాను మాదకద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దగలమని సూచించారు.సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, డిప్యూటీ కలెక్టర్లు శ్రావ్య, రంజిత్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఊరుకొండ పేటలో సిసి రోడ్డు పనులు ప్రారంభం

**- జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి**



ఊర్కొండ నవంబర్ 3 నిజం చెబుతాంనాగర్కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం ఊరుకొండ పేట గ్రామంలో సీసీ రోడ్ నిర్మాణ పనులను ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ప్రారంభించారు. 1.25 కోట్లతో600 మీటర్ల పొడుగు.22 అంగుళాల వెడల్పుతో సీసీ రోడ్డు నిర్మిస్తున్నారు. ఉరుకొండ పేట అభివృద్ధి దశగా మారుతుందని ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి తెలిపారు. నూతనంగా ఏర్పాటు చేసిన జెట్ మోటార్ కూడా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉరుకొండ పేట గ్రామ ప్రజలు గ్రామ యువకులు గ్రామ పెద్దలు. జిల్లా నాయకులు. ఊరుకొండ మండల.కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# రైతుల ప్రయోజనాల కోసం పత్తి కొనుగోళ్లు పారదర్శకంగా నిర్వహించాలి

**- ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి**



ఊర్కొండ నవంబర్ 3 నిజం చెపుతాం నాగర్ కర్నూల్ జిల్లా ఉరవకొండ మండలం పత్తి రైతులకు న్యాయమైన ధర లభించేలా ప్రభుత్వం కృషి చేస్తోంది: ఎమ్మెల్యేజగబోయిన్‌పల్లి గ్రామంలోనీ మిల్లులో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి.ఉర్కొండ మండలంలోని జగబోయిన్‌పల్లి గ్రామంలో ఉన్న మిల్లులో పత్తి కొనుగోలు కేంద్రాన్ని నేడు జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి గారు ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పత్తి రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. పత్తి పంటకు సరైన ధర లభించేలా, రైతులు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా కొనుగోలు కేంద్రాలను సమయానికి ప్రారంభించామని అన్నారు. రైతులు నేరుగా కొనుగోలు కేంద్రాల ద్వారా తమ పత్తిని విక్రయించి న్యాయమైన ధర పొందాలని సూచించారు.పత్తి కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు.ఎమ్మెల్యే గారు స్థానిక అధికారులు, వ్యవసాయ శాఖ సిబ్బంది, మార్కెటింగ్ అధికారులు రైతులతో సమన్వయం చేసుకొని పారదర్శకంగా కొనుగోళ్లు నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు, కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కలువట్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే పట్లోల్ల సంజీవరెడ్డి



సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి నవంబర్ 03(నిజం చెపుతాం) నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణం చుట్టూ లింకు రోడ్డులను కలిపే రింగు రోడ్డు నిర్మాణంలో బాగంగా మున్సిపల్ పట్టణంలోని బతుకమ్మ కుంట దగ్గర సోమవారం రోజు 6 కలువట్లకు డిఎమ్ఎఫ్టీ నిధుల ద్వారా 40 లక్షల రూపాయలు మంజూరు అయిన సందర్భంగా శంకుస్థాపన చేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో వారితోపాటు మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్,తదితర ఉన్నతాధికారులు మున్సిపల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు .

# విద్యుత్ వినియోగదారుల దినోత్సవం






**- హబ్సిగూడ సర్కిల్ కార్యాలయంలో సమావేశం**
**- వినియోగదారుల సమస్యలను అడిగి తెలుసుకున్న ఎస్ ఈ ప్రణీత సోనీ**
**- వారంలో మూడు రోజులు బస్తి బాట కార్యక్రమంలో విద్యుత్ సిబ్బంది**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 3 నిజం చెపుతాం విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని హబ్సిగూడ సర్కిల్ సూపరింటెండెంటింగ్ ఇంజినీర్ (ఎస్ఈ) ప్రతిమ సోనీ అన్నారు హైదరాబాద్ ఉప్పల్ లోని దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ హబ్సిగూడ సర్కిల్ కార్యాలయంలోవిద్యుత్ వినియోగదారుల దినోత్సవం నిర్వహించారు ఈ కార్యక్రమానికి హబ్సిగూడ సర్కిల్ ఎస్ఈ ప్రతిమ సోనీ ముఖ్య అతిథిగా హాజరై విద్యుత్ వినియోగదారుల నుండి ఫిర్యాదు లను స్వీకరించారు ఈ సందర్భంగా ఎస్ఈ ప్రతిమ మాట్లాడుతూ విద్యుత్ సరఫరాలో ఏర్పడే సమస్యల గురించి వినియోగ దారుల నుండి ఫిర్యాదులు స్వీకరించి అట్టి సమస్యలను పరిష్కరించేందుకు విద్యుత్ వినియోగదారుల దినోత్సవం జరుపుకుంటామనీ , ఈ రోజు ఇరవై మూడు (23)ఫిర్యాదులు వచ్చాయని వాటికి పరిశీలించి సమస్యల పరిష్కరిస్తామని అన్నారు, విద్యుత్ వినియోగదారుల సమస్యలను తెలుసుకోవడానికి బస్తీ బాటను పడుతున్నామని ఈ బస్తి బాట వారంలో మూడు రోజులు మంగళవారం గురువారం శనివారం ఉదయం 8 గంటల నుండి ప్రారంభఓ అవుతుందని ఏరియా కు చెందిన ఏ ఈ లైన్మెన్ విద్యుత్తు సిబ్బంది అందరూ కలిసి బస్తీ బాట కార్యక్రమం లో విద్యుత్ సమస్యల నివారణకై పనిచేయడం జరుగుతుందని ఎస్సీ ప్రణీత సోనీ తెలిపారు ఈ కార్యక్రమంలో డి ఈ సుబ్బారావు ఎస్ ఏ ఓ సూర్యనారాయణ ఏ డి ఈ రవీందర్ ఏ డి ఈ దశరథ్ నరహరి చక్రవర్తి స్వప్న తదితరులు పాల్గొన్నారు

# నల్లవాగు ప్రాజెక్ట్ లో చేప పిల్లల విడుదల కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి నవంబర్ 03(నిజం చెపుతాం)నారాయణఖేడ్ నియోజకవర్గంసిర్గాపూర్ మండల పరిధిలోని నల్లవాగు ప్రాజెక్ట్ లో సోమవారం రోజు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం 2025-26 సంవత్సరానికి 100% రాయితీ పై నల్లవాగు ప్రాజెక్ట్ లో చేప పిల్లల విడుదల కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి
అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ సంవత్సరం చేప పిల్లలు మొత్తం 11 లక్షల 40 వేయిల చేప పిల్లలను ఈ సంవత్సరం విడుదల చేయడం జరిగిందనీ ఈ సంవత్సరం విడుదల కొంచెం ఆలస్యం అయ్యింది దానికి బారి వర్షాలు కురవడం అలాగే ఈసారి టెండర్లు కూడా తొందరగా పూర్తి కాకపోవడం ముక్య కరణం అని ఎమ్మెల్యే అన్నారు గత బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారం ఉన్నపుడు చేప పిల్లల కాంట్రాక్టర్లకు 128 కోట్ల రూపాయలు బాకి అయి ఉండడంతో వారు టెండర్లు వేయడానికి కాంట్రాక్టర్లు ముందుకు రాకపోగా వాళ్ళ బకాయిలను చెల్లించి మరలా ఇప్పుడు కాంట్రాక్టర్ టెండర్లు వేయడానికి ముందుకు రావడంతో కొంచెం ఆలస్యమైందని ఇక ముందు అలా జరగదు అని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర మత్స్య శాఖ మంత్రి కూడా ఒక గంగ పుత్రుడని వారుకూడా ముదిరాజ్ బిడ్డ అని కాబట్టి గంగ పుత్రుల సమస్యలు వారికి అన్ని తెలుసు కాబట్టి మీ సమస్యలు అన్ని పరిష్కరిస్తారని ఎమ్మెల్యే గారు అన్నారు. చేపలు పెద్దగా అయ్యాక మీరే గ్రామ గ్రామాన తిరిగి అమ్మడానికి కావలసిన సదుపాయాలు ప్రభుత్వం కల్పిస్తుందని కావున ఎవరు కూడా దళారులకు తక్కువ ధరకు అమ్మరదని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు గున్నల నర్సింలు,జిల్లా ఎడి తదితర ఉన్నతాధికారులు, ప్రజలు గంగ పుత్రులు, కాంగ్రెస్ పార్టీ మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# శక్తి పీఠం ఆధ్వర్యంలో కార్తీక వనభోజనం.





నారాయణపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 03 ( నిజం చెపుతాం)శక్తి పీఠం ఆధ్వర్యంలో కార్తిక వన (భోజనం) సమారాధన కార్యక్రమాన్ని శక్తిపీఠం వ్యవస్థాపకులు డాక్టర్ శాంతానంద స్వామి పురోహిత్ నిర్వహించారు. ఆదివారం ఒకరోజు ఆధ్యాత్మిక యాత్రను నిర్వహించారు. కార్తిక శుద్ధ ద్వాదశి , ఆదివారము సందర్భంగా వనభోజన కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ ఆధ్యాత్మిక యాత్ర కర్ణాటక రాష్ట్రంలోని యాదగిరి జిల్లా సంగమ్ దగ్గర ఉన్న కృష్ణవేణి , భీమా నదుల సంగమ స్థానములో సంకల్పయుక్త కార్తిక నదీ స్నానము ఆచరించారు. రెండు నదుల సంగమ స్థానము లో శ్రీ శ్రీనివాస కళ్యాణం, రాధా కార్తిక దామోదర కల్యాణం, కృష్ణా భీమా నదుల సంగమంలో ప్రదోశ వేళ నదీ హారతి/గంగా హారతి నిర్వహించారు.కార్తిక వనభోజనములో జరుపు శ్రీనివాస కళ్యాణం , రాధా కార్తిక దామోదర కళ్యాణం ప్రధాన వేదికపై ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు చేశారు. శక్తి పీఠం వ్యవస్థాపకులు పూజ్యశ్రీ డా స్వామి శాంతానంద పురోహిత్ చే ఆధ్యాత్మిక ప్రవచనము
సాంస్కృతిక కార్యక్రమాలు , భజన మండలి సభ్యులచే భజనలు నిర్వహించారు. తదనంతరంరుచి శుచితో కూడిన పంచభక్ష పరమాన్నములతో అరటి ఆకులలో వన భోజనము చేశారు.

# మాజీ కౌన్సిలర్ మారుతి కుటుంబానికి న్యాయం చేయాలి-.ముదిరాజ్ సంఘం డిమాండ్.



నారాయణపేట జిల్లా ప్రతినిధి నవంబర్03 ( నిజం చెపుతాం)నారాయణపేట పట్టణానికి చెందిన మాజీ కౌన్సిలర్ మారుతి తండ్రి బత్తుల సవరప్ప మృతిపై సమగ్ర విచారణ జరిపి ఆకుటుంబానికి న్యాయం చేయాలని జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు సరాఫ్ నాగరాజ్,పట్టణ అధ్యకుడు మిర్చి వెంకటయ్య,మార్కెట్ కమిటీ వైఎస్ చైర్మెన్ కోణంగేరి హనుమంతు,మత్స్య సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు కాంత్ కుమార్,గోపాల్ అధికారులకు డిమాండ్ చేశారు.శనివారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ చాలా రోజులు నుండి ఈ విషయాన్ని మేము గమనిస్తూనే ఉన్నామనీ, బత్తుల సవరప్ప ను కిడ్నాప్ చేసి ఉద్దేశపూర్వకంగా శస్త్ర చికిత్స పేరుతో ప్రమాదం జరిపి వారి మొదటి భార్య కుటుంబ సభ్యులు మరణానికి కారకులైనారనీ ఇప్పటి వరకు సవరప్ప మరణం పై ఉన్న సందేహాల విషయం లో మహిళ కమిషన్ ఆదేశాల మేరకు చెపట్టిన విచారణలో తేలిన విషయాలు చూసి ఖంగు తిన్నామనీ తెలిపారు.నాటి దొరల పాలనలో పోలీసులు , పోలిస్ వ్యవస్థ ఏ విధంగా నడుచుకున్నారొ అర్థం అవుతుందన్నారు.నాటి పోలీస్ అధికారి మాజీ కౌన్సిలర్ బి.మారుతి , వారి కుటుంబ సభ్యుల పిర్యాదు లపై విచారణ చేయలేదనీ చర్యలు చేపట్టలేదనీ, విచారణ చేయకుండా జరిగిన నిజాన్ని దాచి తప్పుడు సమాచారంతో అసంపూర్తి సమాచారం తో చార్జీ షీట్ వేసి పోలీసులు రెండవ తప్పు చేశారన్నారు.తమ తప్పులు బయటకు రాకుండా కప్పి పుచ్చుకొవడానికి జరిగిన సంఘటన దాచి తప్పుడు సమాచారం తో కిడ్నాప్ చేసినట్టు కాని, ఉద్దేశపూర్వ కంగా ప్రమాదం గురి చేసి నట్టు కాని శాస్త్ర చికిత్స ప్రమాదం కారణం చేత కీ.శే.భక్తుల సవరప్ప 2021 డిసెంబర్ 12న మరణించారని మొదటి భార్య కుటుంబ సభ్యులు 2021 డిసెంబర్ ఆదివారం 14 బౌన్సర్ల అండతొ, పోలీసు ల సహకారంతో పోస్టుమార్టం జరపకుండా హడ విడిగా అంత్యక్రియలు చేశారని అన్నారు. గతంలో మాదిరి దొరల ప్రభుత్వం లో జరిగినట్టు కాకుండా మన నారాయణపేట జిల్లా వాసి ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంపై పూర్తి విశ్వాసం ఉందన్నారు.కీ.శే. భక్తుల సవరప్ప మరణం పై పోలీసు అధికారులు సమగ్రంగా విచారణ పూర్తి చేసి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని లేకపోతే డి జి పి వరకు సమస్యను తీసుకెళతామని స్పష్టం చేశారు.

# పదో తరగతి నామినల్ రోల్ ఒకరోజు శిక్షణ కార్యక్రమం



నారాయణపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 03 ( నిజం చెపుతాం)సోమవారం రోజు2026 మార్చిలో జరగబోయే 10వ తరగతి పరీక్షలు రాయబోయే విద్యార్థులకు బిఎస్సీ తెలంగాణ పోర్టల్ నందు నామినల్ తయారీ విధానం పై నారాయణపేట జిల్లా కేంద్రంలోని కృష్ణ గోకులం ఉన్నత బిపాఠశాల యందు ఒకరోజు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని 155 పాఠశాలల నుంచి పదవ తరగతి పరీక్షలను నిర్వహించేటటువంటి అధికారులతో పాటు ప్రధానోపాధ్యాయులు మండల విద్యాశాఖ అధికారులు హాజరయ్యారు. వీరికి శశికుమార్ పదవ తరగతి ప్రభుత్వ పరీక్షల ప్రత్యేక అధికారి ఇవ్వగా కార్యక్రమంలో గోవిందరాజు డిఇవో గారు మాట్లాడుతూ అత్యంత జాగ్రత్తగా నామినల్ రోల్స్ మరియు విద్యార్థుల పేర్లు, పుట్టిన తేది తండ్రి పేరు తల్లి పేరు కులము వివరాలు జాగ్రత్తగా నమోదు చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీఎంఓ రాజేంద్రకుమార్ ప్లానింగ్ ఆఫీసర్ నాగార్జున రెడ్డి, సైన్స్ ఆఫీసర్ హెచ్ హెచ్ భాను ప్రకాష్ నారాయణపేట్ మండల విద్యాధికారి బాలాజీ పాల్గొన్నారు.

# అన్నపూర్ణ కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మంచినీటి సరఫరాకు సీసీ రోడ్డు సమస్యలపై కాలనీలో పర్యటించిన స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 3 నిజం చెపుతాం మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ లోని అన్నపూర్ణ కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మంచినీటి సరఫరాకు సీసీ రోడ్డు నిర్మాణాలకు సంబందించి స్థానిక నాయకులతో కలిసి కాలనీలో పర్యటించిన స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్. ఈ సందర్భంగా కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ మాట్లాడుతూ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి వీలైనంత త్వరగా కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్డులకు సంబంధించి నిర్మాణం చేపట్టి పూర్తీ చేస్తామని హామీ ఇచ్చారు మంచినీటి సరఫరాకు అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో నరసింహ గౌడ్, సంజయ్ నాయక్, ప్రేమ్ సాగర్, చంద్రశేఖర్, ప్రసాద్, రాజమల్లు, రాజలింగం మరియు కాలనీ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో ఎర్రగడ్డ డివిజన్లో ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు గరిక సుధాకర్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్అక్టోబర్ 3 నిజం చెబుతాంజూబ్లీహిల్స్ ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ఓబిసి కన్వీనర్ రామంతపూర్ కాంగ్రెస్ నాయకులుగరిక సుధాకర్. ఆధ్వర్యంలో ఎర్రగడ్డ డివిజన్లో హేమావతి కాలనీలో. ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ కుమార్ యాదవ్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఇంటింటా ప్రచారం చేయడం జరిగింది ఈ ప్రచారంలో గరిక సుధాకర్.. ఏరువ అశోక్. బండ దినేష్ గడ్డం కిరణ్.%ు% ధనుష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు



# సోమాజిగూడ కేటీఆర్ రోడ్ షోకు సమీక్ష సమావేశం

**- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్3 నిజం చెపుతాం సోమాజిగూడ డివిజన్ హైదరాబాద్ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కల్వకుంట్ల తారక రామారావు (కే టీ ర్ బి ఆర్ ఎస్ ) నవంబర్ 4వ తేదీ రోడ్‌షో పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లపై సోమవారం సోమాజిగూడ డివిజన్‌లోని శ్రీనగర్ కాలనీలో మాజీ మంత్రి శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి నివాసంలో సమీక్ష సమావేశం జరిగింది ఈ సమావేశంలో రోడ్‌షో రూట్‌మ్యాప్, ప్రజా సమీకరణ, ప్రచార కార్యక్రమాలు, వాలంటీర్ల సమన్వయం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించి, ప్రజల భారీ హాజరుతో ఈ కార్యక్రమాన్ని ఘనవిజయం చేయాలని నిర్ణయించాము. ఈ సమీక్ష సమావేశంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి



లక్ష్మారెడ్డి మల్కాజ్ గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి అలాగే లీగల్ సెల్ ఇంఛార్జి దీప్తి బి ఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య స్మశానవాటికలో మౌలిక వసతులు కల్పించాలి

**- ప్రజావాణిలో అధికారులకు వినతి పత్రం ఇచ్చిన ఉప్పల్ చిల్కానగర్ ఆర్యవైశ్య బృందం**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 3 నిజం చెపుతాం ఉప్పల్ చిల్కానగర్ సంబంధించి స్మశానవాటిక సుందరీకరణ మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని సోమవారం చిలుక నగర్ ఉప్పల్ ఆర్యవైశ్యులందరూ కలిసి ఉప్పల్ జిహెచ్ఎంసి లో ప్రజావాణి కార్యక్రమంలో అధికారులకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది అధికారులు సానుకూలంగా స్పందించి మరమ్మత్తులు చేస్తామని మాట ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో జూలూరు శ్రీధర్ గుప్తా బిక్కిమల్ల సుధాకర్ గుప్తా శ్రీనివాస్ గుప్తా నరేష్ సంతోష్



చంద్రప్రకాష్ శంకర్ పాండురంగయ్య బిక్షపతి తదితరులు పాల్గొన్నారు

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీ రిజర్వేషన్ ను పూర్తి చెయ్యాలి

**- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వలు బీసీ రిజర్వేషన్ పై ముందుకు వెళ్ళాలి**
**- బీసీ లకు న్యాయం జరగాలి**
**- లేని పక్షం లో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు**
**- బీసీ రిజర్వేషన్ సాధన సమితి నాయకులు**

తలమడుగు నవంబర్ 03 ( నిజం చెపుతాం ప్రతినిధి ) : కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ను అనుసరించి బీసీలకు 42 శాతం విద్య ఉద్యోగాలు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ బిల్లుల తొమ్మిదవ షెడ్యూల్ చేర్చి బీసీ రిజర్వేషన్ అంశాన్ని పూర్తి చెయ్యాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి నాయకులు అన్నారు సోమవారం స్థానిక నాయబ్ తహసీల్దార్ ప్రభాకర్ కు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా బీసీ రిజర్వేషన్ సాధన సమితి నాయకులు అగ్గిమల్ల నవీన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బిల్ నెంబర్ 3 మరియు 4 ద్వారా మార్చ్ 2025 లో విద్య ఉద్యోగాలు మరియు స్థానిక సంస్థల్లో బీసీల రిజర్వేషన్ను 42 శాతానికి పెంచుతూ ఆమోదించింది ఈ బిల్లులు గవర్నర్ ఆమోదం పొందిన తర్వాత కేంద్రానికి పంపబడి గత 7 నెలలుగా కేంద్రము వద్ద తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చడానికి పెండింగ్లో ఉన్నాయని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశాలు ఏర్పాటు చేసి కేంద్రం పై ఒత్తిడి



పెంచి రాజ్యాంగం తొమ్మిదవ షెడ్యూల్డ్ అమలు చేయించే బాధ్యతను తన పై వేసుకొని ఆదిశ గా చర్యలు చేపట్టాలి అని రాబోయే శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో ఈ బిల్లులను తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని అలాగే 42 శాతం రిజర్వేషన్స్ లో ఉప వర్గీకరణ చేసి అత్యంత వెనుకబడిన వర్గాలకు సామజిక న్యాయం జరిగేలా చూడాలి కామారెడ్డి బీసీ డిక్లరేషన్లో ప్రభుత్వం బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేసి ప్రతి సంవత్సరం 20,000 కోట్లు ను పూర్తి స్థాయి లో బీసీ లకు అందజేయ్యాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమం లో నాయకులు అగ్గిమల్ల గంగన్న రామ్ చందర్ సాయి కుమార్ మధుకర్ శ్రీనివాస్ ప్రేమిందర్ అరవింద్ పాల్గొన్నారు

# జిల్లాలో సోయాబీన్ కొనుగోలు ప్రక్రియ సజావుగా కొనసాగుతుంది

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో నవంబర్ 03 (నిజం చెపుతాం)జిల్లాలో సోయాబీన్ కొనుగోలు ప్రక్రియ సజావుగా కొనసాగుతోందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఆమె మాట్లాడుతూ, రైతులకు టోకెన్లు జారీ చేయడం ఉదయం 6 గంటల నుంచే ప్రారంభమైందని, అన్ని కొనుగోలు కేంద్రాల్లో ఎటువంటి అంతరాయం లేకుండా కార్యక్రమం కొనసాగుతున్నదని వివరించారు. ప్రస్తుతం జిల్లాలో ఏఎంసీ ముథోల్, బోరేగావ్ ముథోల్ మండలం, బాసర ఈ మూడు కేంద్రాల ద్వారా ఇప్పటివరకు 1,400 మందికి పైగా రైతులకు టోకెన్లు జారీ చేసినట్లు తెలిపారు. మార్కెటింగ్, వ్యవసాయ, రెవెన్యూ, పోలీసు శాఖల సమన్వయంతో కొనుగోలు ఏర్పాట్లు సమర్థవంతంగా నిర్వహించబడుతున్నాయని పేర్కొన్నారు. రైతులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా, క్రమబద్ధంగా టోకెన్లు పొందుతున్నారని కలెక్టర్ తెలిపారు. రైతుల సౌకర్యార్థం, కొనుగోలు కేంద్రాల వద్ద తాగునీరు, నీడ వసతులు, విశ్రాంతి ఏర్పాట్లు కూడా కల్పించామని తెలిపారు. జిల్లా యంత్రాంగం సమన్వయంతో సోయాబీన్ కొనుగోలు నిరంతరంగా కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు.

# సోయా బిన్ మొక్కజొన్న కొనుగోలు కేంద్రలను ప్రారంభించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**- రైతు పండించిన ప్రతి పంటకు బోనస్ ఇవ్వాలీ**
**- అకాల వర్షంతో తడిచిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు -చేయాలి**
**- మా బోథ్ నియోజకవర్గ ప్రజల ప్రధాన పంటలైన పత్తి,సోయా,మొక్క జొన్న, శనగ,వేరు శనగ పంటలకు కూడా బోనస్ ఇవ్వాలి**

ఇచ్చోడ నవంబర్ 03,(నిజం చెపుతాం) : ఇచ్చోడ నేరడిగొండ,బోథ్, తాంసి,భీంపూర్, మండల కేంద్రలలో సోమవారం స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో సోయా బిన్ మరియు మొక్క జొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ రైతుల మీద ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు అని అన్నారు. కిషన్ కపాస్ యాప్ ద్వారా రైతులకు చాలా ఇబ్బందులు వస్తున్నాయి ఆ యాప్ ఇప్పుడే అమలు చేయకుండా క్రమ క్రమంగా యాప్ మొదలు పెట్టాలి ఆయన అన్నారు, చాలా మంది రైతుల వద్ద సెల్ ఫోన్లు లేవు ఉన్న నెట్వర్కులు లేవు కావున ఈ ఒకటి రెండు సంవత్సరాలు పాత పద్ధతి ద్వారానే పత్తి కొనుగోలు చేయాలి అని తెలిపారు. అదేవిధంగా రైతులు ఎవరుకూడా దళారులకు పంట అమ్మి మోసపోవద్దు అని అన్నారు.

ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు అధికారులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



# సోయాబీన్ మరియు మొక్క జొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

బోథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి నేరడిగొండ నవంబర్ 03(నిజం న్యూస్, ప్రతినిధి ): ఈరోజు నేరడిగొండ మండల కేంద్రంలో సోయాబీన్ మరియు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, మరియు బోథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, వ్యవసాయ మార్కెట్ ఉపాధ్యక్షులు ఆడే వసంత్ రావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాక్స్ చైర్మన్లు, కలిసి ప్రారంభించారు . సోయాబీన్ రేటు(5328) మొక్కజొన్న రేటు (2400) ఉంటుందని రైతులకు తెలిపారు. రైతులు ఎవరు కూడా ప్రైవేట్ కు అమ్ముకోకుండా వ్యవసాయ మార్కెట్లో తమ పంటలను తీసుకురావాలని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ రైతుల వసతులకోసం కోసం జగదంబ జిన్నింగ్ మిల్లును పరిశీలించి రైతుల సౌకర్యం కోసం దానికి అందుబాటులో తీసుకొచ్చారు. రేపటి నుంచి అక్కడనే రైతుల పంటలకు కొనుగోలు మొదలు కానున్నది అని చెప్పారు. వీరితో పాటు మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు ఉన్నారు.

# మద్దతు ధర కోసం నాణ్యమైన పత్తి తీసుకురావాలి

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో నవంబర్ 03 (నిజం చెపుతాం)రైతులు నాణ్యమైన పత్తిని మార్కెట్ యార్డులకు తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సూచించారు. సోమవారం బైంసా వ్యవసాయ మార్కెట్ యార్డులో పత్తి కొనుగోలు కార్యక్రమాన్ని కలెక్టర్, ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్, రైతులు, అధికారులు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ( సిసిఐ) ద్వారా క్వింటాలుకు రూ. 8,110 కనీస మద్దతు ధరను నిర్ణయించినట్లు తెలిపారు. జిల్లాలో పత్తి కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా సాగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని చెప్పారు. రైతులు 'కపాస్ కిసాన్ యాప్' ద్వారా స్లాట్ బుకింగ్‌లో ఎటువంటి ఇబ్బందులు రాకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు వివరించారు. మార్కెట్ యార్డుల్లో తాగునీరు, విశ్రాంతి గదులు, తూకం యంత్రాలు, కంట్రోల్ రూమ్ వంటి సదుపాయాలు కల్పించినట్లు తెలిపారు. ఈ సంవత్సరం జిల్లాలో 1,41,455 ఎకరాల్లో పత్తి సాగు, 11,08,646 క్వింటాళ్ల దిగుబడి అంచనా వేశామని కలెక్టర్ పేర్కొన్నారు. రైతులంతా తమ పంటను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు మాత్రమే అమ్మాలని సూచించారు. ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలిజిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాల్గొని ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను అదనపు కలెక్టర్ కు సమర్పించారు ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీవో రత్నకల్యాణి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బెల్తారోడా అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద పటిష్ట గస్తీ నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో నవంబర్ 03 (నిజం చెపుతాం) తానూరు మండలం బేల్తారోడా అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద 24 గంటలు పటిష్ట గస్తీ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం తానూరు మండలం బెల్తారోడా అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ ను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో అన్ని పంటల కొనుగోలు ప్రక్రియ ప్రారంభమైనందున పక్క రాష్ట్రం నుంచి పంట అమ్మేందుకు తీసుకువచ్చే అవకాశం ఉన్నందున, నిరంతరం పటిష్ట నిఘా ఉంచాలన్నారు. చెక్ పోస్ట్ గుండా జిల్లాలోకి ప్రవేశించే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సూచించారు. సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. వాహనాల వివరాల నమోదుకు సంబంధించి రిజిస్టర్ పరిశీలించారు. తనిఖీ చేసిన



వాహనాల వివరాలకు సంబంధించి రిజిస్టర్ నిర్వహించాలని చెప్పారు. ఈ తనిఖీలో బైంసా సబ్ కలెక్టర్ అజ్మీర సంకేత్ కుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజిప్రసాద్, పౌరసరఫరాల అధికారి రాజేందర్, మేనేజర్ సుధాకర్, తహసిల్దార్ ప్రవీణ్, ఎంపీడీవో నీరజ్ కుమార్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎం.బి.సి. కులవృత్తి దారులను విస్మరిస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం

**- తెలంగాణ బీసీ హక్కుల నేత సుంకెట పోశెట్టి**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో నవంబర్ 03(నిజం చెపుతాం)కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లొ బీసీ లతో పాటు ఎంబీసి. లకు కూడా స్తానిక రిజర్వేషన్ లలో భాగస్వామ్యం, కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లొ చేర్చి ఇంతవరకు ఎం బీసీ. కోసం ఎలాంటి సంక్షేమ పథకాలను అమలు చేయక పోవడం చాలా బాధ కర విషయం అని తెలంగాణ బీసీ హక్కుల పరిరక్షణ సమితి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ సుంకేట పో శెట్టి ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా బీసీలతొ పాటు ఎంబీసి సేవా కులాలైన రజక, నాయి బ్రాహ్మణ గంగ పుత్ర వడ్డెర మెదరి తదితర సేవా కులాలను విద్య, ఉద్యోగ ఆర్థిక రాజకీయ సంక్షేమ రంగాల్లో తగిన బాగా స్వామ్యం కల్పించక పోతే రానున్న స్తానిక ఎన్నికలల్లో గుణపాఠం చెప్పి తీరుతామని ఆయన అన్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చినా హామీలైన, స్తానిక ఎన్నికలల్లో బీసీ ఉప వర్గీకరణ లొ ఏబిసిడి వర్గీకరణ ప్రకారం రిజర్వేషన్ల అమలు చేయాలని, బీసీ సబ్ ప్లాన్ లొ ఎంబిసి కులాలకు రావాల్సిన న్యాయపరమైన వాటాలొ అన్యాయం జరిగితే సహించేది లేదనిఅదె విధంగా రజక, నాయి బ్రాహ్మణ, ఉచిత విద్యుత్ బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం చెల్లించక పోవడం తో విద్యుత్




అధికారుల తో వేధింపులకు గురి అవుతున్నారని,త్వరలో ప్రభుత్వం ఉచిత విద్యుత్ బకాయిలను చెల్లించి రజక నాయి బ్రాహ్మణ వృత్తి దారులను ఆదుకోవాలన్నారు. సుంకేట పోశెట్టి ఆదివారం సారంగాపూర్ మండలంలోని బీరవెల్లి గ్రామంలో జరిగిన రజక సంఘం మినీ సదస్సులొ ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొని ప్రసంగించారు ఈ కార్యక్రమంలో బీసీ ఎస్ సి జేఏసీ నాయకులు వై సాయన్న,డిఎస్పీ నాయకులు, రవీందర్,సుధాకర్ మారాజుమద్దతు. తెలిపారు ఈ కార్యక్రమంలో స్తానిక రజక సంఘం నాయకులు,గుణాల రాజేశ్వర్, వెల్మల ఆసన్న, రవి, పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ నిందితుడికి 10 రోజుల జైలు శిక్ష

నవంబర్ 3 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) నిర్మల్ జిల్లా దిలావర్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కాల్వ గ్రామానికి చెందిన బనావత్ ప్రసాద్ అనే వ్యక్తి మద్యం సేవించి వాహనం నడుపుతూ పోలీసులకు చిక్కాడు. పోలీసులు కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరచగా, విచారణలో రెండవ తరగతి ప్రత్యేక న్యాయమూర్తి నర్సయ్య నిందితునికి మోటార్ వాహనాల చట్టం ప్రకారం 10 రోజుల జైలు శిక్ష విధించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం తీవ్రమైన నేరమని, అలాంటి వారిపై కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ జానకి షర్మిల తెలిపారు. ప్రమాదకరంగా వాహనాలు నడిపి తమతో పాటు ఇతరుల ప్రాణాలను




ప్రమాదంలోకి నెట్టే వారిపై కఠిన చర్యలు కొనసాగుతాయని జిల్లా ఎస్పీ జి జానకి షర్మిల హెచ్చరించారు.

# ఆడేల్లి పోచమ్మ టెంపుల్ నూతన డైరెక్టర్ గా నారాయణ్ రెడ్డి

లోకేశ్వరం, నవంబర్ 03 (నిజం చెపుతాం)లోకేశ్వరం మండలంలోని ధర్మోర గ్రామానికి చెందిన నారాయణ్ రెడ్డి సోమవారం ఆడెల్లి పోచమ్మ టెంపుల్ డైరెక్టర్ గా బైంసా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నారాయణ్ రావ్ పటేల్ ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేశారు . నారాయణరెడ్డి మాట్లాడుతూ నా పైన నమ్మకంతో మన ముధోల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి భోస్లే నారాయణ్ రావు పటేల్ నూతన ఆడెల్లి పోచమ్మ టెంపుల్ డైరెక్టర్ గా నియమించి నందున వారికి నేను ఎప్పుడూ రుణపడి ఉంటాను అని తెలిపారు. అలాగే అడెల్లి పోచమ్మ టెంపుల్ అభివృద్ధికి ముందుంటానని అన్నారు. ఈ ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో కుంటాల మండలం మాజీ ఎంపీపీ భోజరం పటేల్ , బ్లాక్ కాంగ్రెస్ నాయకులు శంకర్ చంద్ర , ఓంప్రకాష్ , అసిఫ్ పటేల్, సాయన్న, పోషెట్టి , మోహన్ తదితరులు నాయకులు ఉన్నారు.



# పంట నష్ట పరిహారం ఎకరాకు 30 వేలు ఇవ్వాలి

నవంబర్ 3 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) పేపర్ స్టేట్మెంట్ లకే పరిమితమైన రేవంత్ రెడ్డి హామీలువడ్ల కొనుగోళ్లలో కటింగ్ ద్వారా వందల కోట్ల రూపాయలు ఎవరి ఖాతాలోకి వెళు తున్నాయి.బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి.యాదాద్రి భువనగిరి జిల్లాలో వడ్ల కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి యాదాద్రి భువనగిరి జిల్లా తుక్కపూర్ గ్రామంలో ఆలేరు నియోజకవర్గంలోని ఆత్మకూరు, లింగరాజు పల్లి గ్రామాల్లో వడ్ల కొనుగోలు కేంద్రాలను బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి రాష్ట్ర నాయకులు కిసాన్ మోర్చ అధ్యక్షులు బస్వాపురం లక్ష్మీ నర్సయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మొన్న సంభవించిన మొంథా తుఫాన్ కారణంగా రాష్ట్రంలో దాదాపు 5 లక్షల ఎకరాల పంట నష్టం జరిగిందని అన్నారు. ఎకరాకు 30 వేల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. వరంగల్ పర్యటనలో సీఎం రేవంత్ రెడ్డి ఎకరాకు 10 వేలు ఇస్తామంటూ ఇచ్చే హామీ పేపర్ స్టేట్మెంట్ కే పరిమితం అవుతున్నాయని అన్నారు. ఇది జూబ్లీహిల్స్ ఎన్నికల సందర్బంగా ఇచ్చిన హామీ తప్ప, ఈ ప్రభుత్వానికి రైతులను ఆదుకోవాలన్న ఆలోచన లేదని మండిపడ్డారు. కల్లాల్లో ఉన్న



ధాన్యాన్ని పరిశీలించి, అకాల వర్షాల వల్ల తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని, ప్రభుత్వ మద్దతు ధరను చెల్లించాలని అన్నారు. వడ్లు మొలక వచ్చినా, తేమ శాతం అంటూ రైతులను ఇబ్బందులకు గురి చేయకుండా, ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని సూచించారు. ప్రభుత్వం ఇస్తామన్న బోనస్ ను సైతం రైతులకు చెల్లించాలని డిమాండ్ చేశారు. కొనుగోలు లో క్వింటాల్ కు 10కిలోలు కటింగ్ చేస్తున్నారని, దీనిద్వారా 100 కోట్ల డబ్బు ఎవరి ఖాతాలోని వెళ్తుందో సీఎం రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలి..

**-రాగం నాగేందర్ యాదవ్.**

శేరిలింగంపల్లి, నవంబర్ 03 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – శేరిలింగంపల్లి డివిజన్ లోగల నెహ్రూనగర్ బస్తీ దావఖానలో జన శిక్షణ్ సంస్థాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన బ్యూటిషన్ శిక్షణ కోర్స్ ఇన్స్టిట్యూట్ ను శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా జన శిక్షణల ద్వారా ఉపాధి మార్గాలను ఎంచుకొని మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని కార్పొరేటర్ సూచించారు. మహిళలు ఆర్థికంగా బలోపేతం అయితేనే సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు. జన శిక్షణ సంస్థాన్ ఆధ్వర్యంలో బ్యూటిషన్ శిక్షణ నేర్చుకునే మహిళలకు తన వంతు సహకారం ఎల్లపుడు అందిస్తానని హామీ ఇచ్చారు. బస్తీ దవఖానాలోని పై ఫ్లోర్ లో బ్యూటిషన్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ కు వెసులుబాటు కల్పించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ కి జన శిక్షణ సంస్థాన్ వారు శిక్షణ పొందే మహిళలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, జన శిక్షణ సంస్థాన్ డైరెక్టర్ రాంమోహన్ రెడ్డి, ప్రోగ్రామ్ అసోసియేట్ స్వప్న





రెడ్డి, వహీద్, టీచర్ ఇర్ఫాన, తన్వీర్ బేగం, మహేందర్ సింగ్, జగదీశ్, సర్వేష్ కుమార్, షబాజ్, సంపత్, జన శిక్షణా సంస్థాన్ సిబ్బంది, శిక్షకులు, శిక్షణార్దులు తదితరులు పాల్గొన్నారు.

# సాయి నందన్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం

శేరిలింగంపల్లి, నవంబర్ 03 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – శేరిలింగంపల్లి నియోజకవర్గం పాపిరెడ్డి కాలనీ లో ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు సాయి నందన్ ముదిరాజ్ ఆధ్వర్యంలో సంఘం తరఫున పాపి రెడ్డి కాలనీలో నివాసం ఉండే మురుగేష్ అనే వ్యక్తి మరణించాడు. విషయం తెలుసుకున్న ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు సాయి నందన్ ముదిరాజ్ మరణించిన వ్యక్తి కుటుంబానికి ముదిరాజ్ సంఘం తరఫున ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో మల్లేష్, కృష్ణ, నాగరాజు, వినోద్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



# ఎర్రగడ్డ డివిజన్‌లో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పాదయాత్ర ఓటర్ల అనూహ్య స్పందన..

శేరిలింగంపల్లి, నవంబర్ 03 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – ఎర్రగడ్డ డివిజన్ పరిధిలోని రాజీవ్ నగర్, జయంతి నగర్, కళ్యాణ్ నగర్ ప్రాంతాలలో బిజెపి జూబ్లీహిల్స్ అసెంబ్లీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి తరుపున ప్రచారంలో భాగంగా సోమ వారం రోజున కేంద్రమంత్రివర్యులు జి. కిషన్ రెడ్డి మహా పాదయాత్ర నిర్వహించారు.ఈ పాదయాత్రలో ఆయన ప్రజలతో నేరుగా సంభాషిస్తూ, ప్రాంతీయ సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి బీజేపీ ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు.పాదయాత్ర సందర్భంగా ప్రజలు భారీగా పాల్గొని హర్షధ్వానాలు చేశారు. మహిళలు, యువత, వృద్ధులు అందరూ జై శ్రీ రామ్ నినాదాలతో వాతావరణాన్ని ఉత్సాహభరితంగా మార్చారు. ప్రాంతమంతా బీజేపీ జెండాలు, బానర్లు, నినాదాలతో నిండిపోయింది. ప్రజల్లో బీజేపీ పట్ల విశ్వాసం మరింత పెరిగిందని, అభివృద్ధి కోసం బీజేపీనే తమ ఆశాదీపంగా ప్రజలు భావిస్తున్నారని స్థానిక కార్యకర్తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేకల సారంగ పాని , యర్రబల్లి ప్రదీప్ రావు , కనకట్ల హరి , సాయిదత్ వారి టీమ్ సభ్యులు, గూడూరు శ్రీధర్ రెడ్డి, స్టేట్ కౌన్సిల్ మెంబర్ శ్రీనివాస్ రెడ్డి , మహిళా మోర్చా



అధ్యక్షురాలు సునీత, రాజీవ్ నగర్ శక్తి కేంద్ర ఇన్‌చార్జ్ నర్సింహారావు , శక్తి కేంద్ర కోఆర్డినేటర్ నీలం శ్రీనివాసు రాజు , రాజేష్ వారి టీమ్ సభ్యులు, 85 నుండి 90 బూత్ అధ్యక్షులు రాజు, జ్యోతి, రీనా, వంశీ, భానుప్రసాద్ , అలాగే బూత్ కమిటీ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.రాజు మాట్లాడుతూ ఈరోజు జరిగిన పాదయాత్రలో ప్రజల నుండి వచ్చిన అపారమైన స్పందనతో బీజేపీ అభ్యర్థి విజయం ఖాయమని నమ్మకం కలిగిందని, ఉత్సాహంగా పాల్గొన్న కార్యకర్తలకు హృదయపూర్వక ధన్యవాదాలు అని పేర్కొన్నారు.ఈ పాదయాత్రలో మియాపూర్ టీమ్ నుండి సీనియర్ పార్టీ నాయకులు నల్లూరి పట్టాభిరామ్ , పొలిటికల్ అనలిస్ట్ కన్నికంటి ప్రభాకర్ , మియాపూర్ మీడియా కన్వీనర్ నరేష్ , మాధవి , చౌదరి , సందీప్ , కృష్ణ , రమేష్ పాల్గొన్నారు.అలాగే రాజు టీమ్ సభ్యులు జ్యోతి , అంజలి , దివ్య , రీనా, వంశీ , భానుప్రసాద్ బూత్ స్థాయిలో చురుకైన పాత్ర పోషించి పాదయాత్రను ఇంటి ఇంటికి బిజెపి ప్రచార కార్యక్రమంను విజయవంతం చేశారు.

# మారక ద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన

**- జిల్లా డ్రాగ్స్ ఆవేర్ నేస్ అధికారి సతీష్ కుమార్..**

మాద్గుల నవంబర్ 03 (నిజం చెపుతాం): విద్యార్థిని విద్యార్థులు మారకద్రవ్యాలకు బానిసై తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని జిల్లా డ్రగ్స్ అవేర్నెస్ అధికారి సతీష్ అన్నారు.మాద్గుల మండలంలోని ఇర్విన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నాషా ముక్త్ భారత్ ప్రోగ్రాంలో భాగంగా సోమవారం పాఠశాల ఆవరణంలో ప్రధానోపాధ్యాయులు పర్వతాలు అధ్యక్షతన విద్యార్థిని,విద్యార్థులకు మారకద్రవ్యాలపై ఏర్పాటు చేసిన సమావేశంలో పలు శాఖల అధికారులు పాల్గొని అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాటి బాలలే రేపటి పౌరులు,మత్తు పదార్థాలకు బానిసలై తమ జీవితాలను నాశనం చేసుకోకుండా విద్యార్థి దశలో ఉపాధ్యాయులు బోధించే విద్యను అభ్యసించి జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ




బృందం,ఐసిడిఎస్ సూపర్వైజర్ రాధిక, కానిస్టేబుల్ మనోజ్ కుమార్,మహేష్, అంగన్వాడీ టీచర్స్ నాగమణి, కళావతి,లలిత, విద్యార్థులు పాల్గొన్నారు.

# మీర్జాగూడ బస్సు ప్రమాదం వద్ద ఉద్రిక్తత

హైదరాబాద్, నవంబర్ 03 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – ప్రమాద స్థలం వద్దకు చేరుకున్న చేవెళ్ల కాంగ్రెస్ ఎమ్మెల్యే కాలె యాదయ్యకు నిరసన సెగ, ఎమ్మెల్యే కాలె యాదయ్య పైకి రాళు ఎత్తుకున్న ప్రజలు, ఎమ్మెల్యే డౌన్ డౌన్ అంటు నినాదాలు, రోడ్డు నిర్మాణ పనుల్లో ఎందుకు ఆలస్యం చేశారని ఆగ్రహం, నిత్యం ఈ మార్గంలో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని ఆవేదన, పోలీసులతో స్థానికుల వాగ్వాదం, బస్సును ఇక్కడ నుండి తొలగించవద్దని అని ఆగ్రహం. ప్రమాద స్థలం నుండి కారు ఎక్కి వెళ్ళిపోయిన కాంగ్రెస్ ఎమ్మెల్యే కాలె యాదయ్య.



# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీసీలకు ద్రోహం చేస్తున్న బిజెపిని ఓడించండి

**- బీసీ బిడ్డ నవీన్ కుమార్ యాదవ్ ను గెలిపించండి**
**- బీసీ హక్కుల సాధన సమితి ధనుంజయ నాయుడు విజ్ఞప్తి**

ఆయన హైదరాబాదు హిమాయత్ నగర్ లోని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యాలయం నుంచి విడుదల చేసిన పత్రిక ప్రకటనలోఅడుగడుగునా బీసీలకు ద్రోహం చేస్తున్న బిజెపిని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఓడించాలని బీసీ బిడ్డ నవీన్ కుమార్ యాదవ్ ను గెలిపించాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. బిఆర్ఎస్ మరియు బిజెపి రెండు కూడా అగ్రవర్ణ వర్గాల వారికి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో టికెట్లు కేటాయించారని పోటీ చేసే ప్రధాన పార్టీల్లో ఒక్క నవీన్ కుమార్ యాదవ్ మాత్రమే బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి అని అతనికి కాంగ్రెస్ పార్టీతో పాటు సిపిఐ సిపిఎం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల వారు ఓట్లు వేసి ప్రత్యర్థులకు దిమ్మ



తిరిగిపోయేలా సమాధానం ఓటరూపం లో ప్రజలు చూపించాలని అణువణువునా బీసీ వ్యతిరేకత నింపుకున్న బిజెపికి తగు గుణపాఠం చెప్పే సమయం వచ్చిందని ఈ అవకాశాన్ని బీసీ ఓటర్లు చేజార్చుకోవద్దని, స్థానిక సంస్థల్లో బీసీల రిజర్వేషన్లు 22 శాతానికి కుదించి నేడు బీసీల పట్ల మొసలి కన్నీరు కారుస్తున్న బి.ఆర్.ఎస్ కు కూడా తగు గుణపాఠం చెప్పే అవకాశం ఈ ఎన్నికల్లో రావడం యాదృచ్ఛికమే అయినా తగు గుణపాఠం నేర్పేందుకు బీసీ ఓటర్లు సిద్ధంగా ఉండాలని ఆయన కోరారు. బీసీ ఉద్యమాన్ని నీరు గార్చేంచేందుకే బీసీ ఉద్యమ నాయకుడు ఆర్ కృష్ణయ్యకు రాజ్యసభ సభ్యత్వం ఇచ్చి ఉద్యమాన్ని నీరు గార్చేందుకు బిజెపి పార్టీ ఉద్యమ ద్రోహాన్ని ఆ పార్టీ నిజస్వరూపాన్ని బీసీ ఉద్యమకారులు అందరూ గ్రహించాలని ఆ పార్టీకి దేశంలో నూకలు చెల్లే విధంగా తగు కార్యాచరణ రూపొందించుకోనేందుకు బీసీ సంఘాల ఐక్యం కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు

# భూ నిర్వాసితుల సమావేశం





హుజూర్ నగర్ నవంబర్ 3 నిజం చెపుతాం న్యూస్ హుజూర్ నగర్ లోని బైపాస్ రోడ్ లో సోమవారం నాడు కాకి అమృతా రెడ్డి అధ్యక్షతన జరిగింది ఈ సమావేశంలో ఆదివారం నాడు మంత్రివర్యులు కలిసిన సందర్భంలో మంత్రి కి నిర్వాసితుల కోరికలను, ముఖ్యంగా ఎకరాకు 30 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని, ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని, ప్రతి కుటుంబంలో ఒకరికి ఉద్యోగ వసతి కల్పించాలని, తవ్విన బావి కి మూడు లక్షల రూపాయలు, బొరుకు రెండు లక్షల రూపాయలు పరిహారంగా ఇవ్వాలని, పశువుల కొట్టం, పశువుల జీవుల కు సంబంధించి 2013 చట్టం ప్రకారం నష్టపరిహారం ఇవ్వాలని కోరుతూ మెమోరాండం ఇవ్వటం జరిగింది. మంత్రితమ డిమాండ్స్ పట్ల స్పందిస్తూ, ఇందిరమ్మ ఇల్లు, ప్రతి కుటుంబంలో ఒక జాబు తప్పక ఇస్తాను అని, వీటితో పాటు ఎకరాకు 30 వేల నష్టపరిహారం గురించి ప్రయత్నం చేస్తామని అన్నారు హుజూర్ నగరు పట్టణ శివారు మగ్దుంనగర్ లో వ్యవసాయ కళాశాల నిర్మాణం కొరకు 1041 సర్వే నెంబర్ లో భూమి సేకరణ చేయుచున్న సందర్భంలో భూమి కోల్పోయే రైతులకు ఎకరాకు 22 లక్షల రూపాయలు ఇవ్వటానికి ప్రభుత్వం నిర్ణయించింది. కానీ 1041 సర్వేలో భూమిలో చిన్నా సన్నకారు రైతాంగం భూమి కలిగి ఉన్నారు. వారికి ఈ భూమి తప్ప మరెక్కడా లేదు. ఈ భూమిని నమ్ముకొని దాదాపు మూడు తరాలుగా జీవనం కొనసాగిస్తున్నారు. భూ నిర్వాసితుల డిమాండ్ కు మద్దతుగా కొత్తగూడెం శాసనసభ్యులు సిపిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూనంనేని సాంబశివరావు మంత్రి కి మెమోరాండం ఇవ్వడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం కూడా ఒక వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా పశ్యపద్మ మాట్లాడుతూ ఎకరాకు30 లక్షల నష్టపరిహారం, 2013 చట్టం ప్రకారం పునరావాసం కల్పించి రైతన్న ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొప్పోజు సూర్యనారాయణ, రాష్ట్ర కార్యదర్శి కంబాల శ్రీనివాస్, ఏం .ప్రభు లింగం రాష్ట్ర ఉపాధ్యక్షులు, డిజి నరేంద్ర ప్రసాద్ రాష్ట్ర కోశాధికారి,మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి దేవర మల్లేశ్వరి, మరియు భూ నిర్వాసితుల కమిటీ కన్వీనర్ కాకి అమృతా రెడ్డి, కో కన్వీనర్ చెన్నగాని సైదులు, పోలగాని సైదులు, పశ్యలక్ష్మి, ఇందిరాల రమేష్, సోమ గాని కృష్ణమూర్తి, వారణాసి నాగరాజు, జెనిగ నాగమణి, చిన్నగాని శ్రీను, మామిడి బెంజి, గోసుల నరసింహ, సోమ గాని లక్ష్మి, కటారి లింగయ్య, ఇందిరాల రవి,గోసుల వెంకన్న పుల్లెంల వీరమ్మ, వారణాసి సైదులు లింగరాజు,తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల సమావేశం

పాలకవీడు నవంబర్ 3 (నిజం చెపుతాం) న్యూస్ . మీగడంపాడు తండా గ్రామంలో భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) ఆధ్వర్యంలో కార్మికుల సర్వసభ్య సమావేశం శనివారం మండల అధ్యక్షులు ధనావత్ నెహ్రూ అధ్యక్షతన నిర్వహించారు.లేబర్ కార్డులు పంపిణీ చేసి,యూనియన్ సభ్యత్వ నమోదు చేయించారు. అనంతరం నెహ్రూ మాట్లాడుతూ,కేంద్రం%–%రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల సంక్షేమ పథకాల అమల్లో విఫలమయ్యాయని, సీఎస్సీ హెల్త్ టెస్టులను రద్దు చేయాలని, వెల్ఫేర్ బోర్డు స్కీములను ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వకూడదని డిమాండ్ చేశారు. అక్రమంగా బదిలీ చేసిన ₹346 కోట్ల వెల్ఫేర్ బోర్డు నిధులను తిరిగి బోర్డులో జమ చేయాలని, జీవో నంబర్ 12ను సవరించి కార్మికులకు నేరుగా సంక్షేమ పథకాలు అందించాలని కోరారు.ఈ



కార్యక్రమంలో ఏడుకొండలు, ఎస్కే మౌలాలి,రమావత్ స్వామి,ఎస్కే అజీమ్, రషీద్ రహీం,వేముల రామయ్య,వెంకన్న, నాగరాజుతో పాటు మహిళలు లక్ష్మి, విజయ, పార్వతి, రోజా, శంకర్, అన్నారావ్,రూతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సి ఆర్ పి రమేష్ మృతి బాధాకరం

**- ఎంఈఓ ఓకే సైదా నాయక్**

హుజూర్నగర్ మండలం నవంబర్ 3 నిజం చెపుతాం న్యూస్ రూరల్ హుజూర్నగర్ మండలం లింగగిరి కాంప్లెక్స్ పరిధిలో పనిచేస్తున్న సిఆర్పి రమేష్ 41 గత రాత్రి అకాల మరణం చెందినాడు ఎంఈఓ సాదా నాయక్ వారి భారతదేశానికి పూలమాలవేసి నివాళులర్పించినారు వారు మాట్లాడుతూ రమేష్ వృత్తి పట్ల నిబద్ధత కలిగి ఉన్నాడని వారు మృతి చాలా బాధాకరమని వారు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసినారు ఈ కార్యక్రమంలో ఎంఎన్ ఓ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బీరెల్లి శ్రీనివాస్ రెడ్డి లింగగిరి కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు పెనుగొండ శ్రీనివాస్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు నల్లబోలు శ్రీనివాస్ రెడ్డి దాడి నర్సిరెడ్డి జహారే అల్లం తాతరాజు శ్రీనివాస్ అన్ని ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు సందర్శించిన నివాళులర్పించారు హుజూర్నగర్ మండలంలోని సి ఆర్ పి లు సైదులు బ్రహ్మం ఐ ఈ ఆర్ పి లు శ్రీనివాస్ గోవిందు మెసెంజర్ జయరాజు తదితరులు పాల్గొన్నారు



# గాలి కుంటు వ్యాధి నివారణకు టీకాలు తప్పనిసరి

నాగారం నవంబర్ 03 నిజం చెపుతాం నాగారం మండల కేంద్రంలో సోమవారం నిర్వహిస్తున్న ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా సహాయ సంచాలకులు డాక్టర్ బి వెంకన్న అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పంపిణీ కార్యక్రమం గురించి రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఉచిత పశు వైద్య శిబిరంలో గేదెలు ఆవులకు 3నెలలు పైబడిన పశువులకు ఉచితంగా గాలికుంటు వ్యాధి రాకుండా టీకాలు వేయడం జరుగుతుందని చూడి పశువులకు పాలిచ్చే పశువులకు కూడా గాలికుంటు వ్యాధి రాకుండా టీకాలు వేయడం జరుగుతుందని టీకాలు వేయడం వల్ల పాడి పశువుల్లో పాలు తగ్గే అవకాశం లేదని సూచించడం జరిగింది. రైతులు ప్రభుత్వం అందించే ఉచిత గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.రైతులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల ప్రాధాన్యతను వివరించారు. గాలికుంటు వ్యాధి పికరోనా వీరిడే ఫ్యామిలీ కి చెందిన ఓ ఏ సి ఎస్ ఏ టి 1 ఎస్ ఏ టి 2 ఏ ఎస్ ఐ ఏ వైరస్ స్ట్రైన్స్ ద్వారా వ్యాప్తి చెందుతుంది అని అన్నారు.ముఖ్యంగా గాలికుంటు వ్యాధి అనేది గిట్టలు ఉన్న జంతువులలో వస్తుంది. ఈ వ్యాధి సోకిన పశువు కలుషితం చేసిన మేత, త్రాగునీరు ద్వారా మరియు గాలి ద్వారా ఇతర పశువులకు సంక్రమిస్తుంది. ఈ వ్యాధి సోకిన పశువుల్లో తీవ్రమైన జ్వరం, నోటిలో పుండ్లు మరియు గిట్టల మధ్యన పుండ్లు కావడం, పశువులు కుంటడం ,పశువు మేత మేయకపోవడం ,పశువు నోటి నుండి చొంగ కారడం మరియు పశువు బరువు తగ్గడం ,పాడి పశువులలో పాల ఉత్పత్తి పూర్తిగా తగ్గడం, చూడి పశువులు ఈసుకుపోవడం, పశువులు ఎదకు రాకపోవడం, సంవత్సరంలోపు వయసు ఉన్న పశువులలో మరణాలు ఎక్కువగా సంభవించే అవకాశాలు ఉన్నాయి. ఈ వ్యాధి సోకిన పశువులు చికిత్స చేసిన తర్వాత 10 నుండి 15 రోజులకు వ్యాధి నుండి కోలుకోవడం జరుగుతుంది. పశువైద్య మరియు పశుసంవర్ధక శాఖ ద్వారా అందించే ఎఫ్ ఎం డి వ్యాక్సిన్ ను ప్రతి 3 నెలల వయసు దాటిన తెల్ల మెట మరియు నల్ల పశువులకు ఈ వ్యాధి రాకుండ నివారణ టీకాలు వేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య అధికారి డాక్టర్ బత్తుల రవి రైతులు వంగూరి అవిలయ్య ఉప్పుల సంజీవ చీమల వెంకన్న పోతిగంటి వెంకటయ్య కన్నబోయిన సంపత్ పశువైద్య సిబ్బంది జేవివో నాగరాజు ఎల్ ఎస్ ఏ మురళి గోపాలమిత్ర నల్లమాద లింగమల్లు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా బిజెపి రాష్ట్ర నాయకులు అంజి యాదవ్ జన్మదిన వేడుకలు

**- బిజెపి పార్టీ నాయకులు మల్లెబోయిన వెంకటేష్ బాబు.**



కోదాడ, నవంబర్ (నిజం చెపుతాం )కోదాడలో బిజెపి రాష్ట్ర నాయకులు మల్లె బోయిన అంజి యాదవ్ జన్మదిన వేడుకలను సోమవారం తమ నివాసంలో తన సోదరుడు బిజెపి నాయకులు మల్లెబోయిన వెంకటేష్ బాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి వేడుకలకు పార్టీ నాయకులు స్థానిక మిత్రులు, యువకులు పాల్గొని కేక్ కట్ చేసి ఘనంగా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మల్లెబోయిన వెంకటేష్ బాబు మాట్లాడుతూ. రాష్ట్ర నాయకులు అంజి యాదవ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన పార్టీ కార్యకర్తలకు, నాయకులకు యువకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరుతూ అన్నారు. ఈ కార్యక్రమంలో అనంతగిరి మండల అధ్యక్షుడు చింతకుంట్ల సతీష్, జిల్లా నాయకులు ఓరుగంటి పురుషోత్తం, కటుకోజు నాగేంద్రచారి, వంగాల పిచ్చయ్య, నల్లా నాగేశ్వరరావు, గజ్జి రామమూర్తి, సుంకర లింగారెడ్డి, మారుతి కొండయ్య, భాగ్యరాజ్, సాయి, వెంకట్, రమేష్ తదితరులు పెద్దలు నాయకులు పాల్గొన్నారు.ం

# తెలంగాణ రాష్ట్రంలోడిగ్రీ కళాశాల నిరవధిక బంద


**- న్యూ అరబిందో డిగ్రీ కళాశాల**
**(ఎం.జీ.యూనివర్సిటీ అనుబంధ సంస్థ).**




నేరేడుచర్ల,నవంబర్3/నిజం చెపుతాం న్యూస్:ఫీజు రియంబర్స్మెంట్ సకాలంలో ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో తెలంగాణలోని ప్రైవేటు డిగ్రీ కళాశాలలు సోమవారం నుంచి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని యూనివర్సిటీలలో టీపీడీపీమ ఆధ్వర్యంలో నిరవధిక బంద్ కు పిలిపించినవి. ఈ సందర్భంగా న్యూ అరబిందో డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ ప్రవీణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుంచి ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు ప్రభుత్వం చెల్లించకపోవడంతో దాదాపుగా ప్రత్యక్షంగా పరోక్షంగా 50 వేల ఎంప్లాయిస్ కుటుంబాలు ఉపాధి కోల్పోయి ఈరోజున రోడ్డు మీదకు వచ్చే పరిస్థితి ఉన్నది. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రైవేటు కళాశాలలు, విద్యార్థులు ,యాజమాన్యాలు కీలక భూమిక పోషించాయి. తెచ్చుకున్న రాష్ట్రంలో కళాశాలలు మూతపడే పరిస్థితి రావడం చాలా దారుణమైన పరిస్థితి. ఈ సందర్భంగా ప్రభుత్వం వెంటనే ఫీజు బకాయిలు చెల్లించాలి అంతవరకు మా డిగ్రీ కళాశాలలు నిరవధిక బంద్ విరమించేది లేదని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు సైదిరెడ్డి వెంకటేశ్వర్లు . లింగారెడ్డి సతీష్ శ్రీధర్, శ్రీనివాస చారి, నాగ ప్రసాద్ , నగేష్ లు ఉన్నారు.

# నాలుగు మేక పిల్లలకు జన్మనిచ్చిన మేక

నేరేడుచర్ల, నవంబర్ 3/నిజం చెపుతాం న్యూస్: నేరేడుచర్ల మండలంలోని చిల్లేపల్లి గ్రామంలో జడ వెంకటేశ్వర్లు యాదవ్ కు సంబంధించిన వారు సాదుకుంటున్న మేకలలో ఒక మేక నాలుగు మేక పిల్లల జన్మించాయి ఈ మేక పిల్లలు నాలుగు జన్మించటం ఫస్ట్ టైం గా భావించారు ఒకే సారి నాలుగు మేకపిల్లలు జన్మించి మేకను చూడటానికి చుట్టుపక్కల వారు వచ్చారు మేక, మేక పిల్లలు క్షేమంగానే ఉన్నాయి జడ వెంకటేశ్వర్లు యాదవ్ కుటుంబ సభ్యులు ఎంతో సంతోషించారు.



# డి ఎం ఎఫ్ టి నిధులు ఎటు పోతున్నాయో అడిగితే దాడులు చేస్తారా

**- భవనం విషయంలో లీగల్గా వెళ్తాం**
**- ట్రైలర్ చూపారు, క్లైమాక్స్ మేము చూపిస్తాం,**
**- మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు**

మణుగూరు నవంబర్ 03 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలోని హనుమాన్ ఫంక్షన్ హాల్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే రేగా కాంతారావు మాట్లాడుతూ ఆదివారం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం పై జరిగిన దాడిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ట్రైలర్ చూపించారని క్లైమాక్స్ మేము చూపిస్తామని పినపాక మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన సోమవారం స్థానిక హనుమాన్ గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తుపాకీ తీసుకుని వచ్చి గుండెల మీద పెట్టినా భయపడేది లేదని, అభివృద్ధి చేసేంతవరకు నిన్ను నిద్రపోనియ్యమన్నారు. మా సంస్కృతి దాడులు చేసే సంస్కృతి కాదని మాట్లాడారని దాడులు చేసి మా కార్యకర్తలు మంచి పని చేశారని సమర్థించుకుంటున్నారన్నారు. రేగా కాంతారావు క్యారెక్టర్ ను ఏదో విధంగా బదనం చేసి తద్వారా లాభం పొందాలని చూస్తున్నారన్నారు. దాడులు చేసే సంస్కృతి మాది కాదని చెప్పడానికి సిగ్గుండాలని అది నాలుకా తాటి మట్ట అని మండిపడ్డారు. ఎం ఎఫ్ టి నిధులు ఎటు పోతున్నాయో అడిగితే దాడులు చేస్తారామమ్మల్ని చంపే ప్రయత్నం జరిగిందని ఇందులో ఎలాంటి సందేహం లేదన్నారు. గులాబీ యువ సైనికులు అక్కడ ఉంటే వారిని విపరీతంగా కొట్టి వారే ఆర్గ్యుమెంట్ చేశారని కంప్లైంట్ చేసినందుకు సిగ్గు లేదా అన్నారు. నువ్వు చేసిన సిగ్గుమాలిన పనిని రాష్ట్రమంతా చర్చించుకుంటున్నారని, ఇలాంటి వాళ్లని గెలిపించామని ప్రజలు సిగ్గుపడుతున్నారన్నారు. నీ తెలివితేటలు నా దగ్గర పని చేయవన్నారు. నీ ఇంటి ముందు రోడ్డుకు 12 కోట్ల రూపాయల నిధులు తీసుకువచ్చానని, ఎంతమంది మహిళలు వృద్ధులు రోడ్డుపై కింద పడి గాయాల పాలవుతున్న కూడా చలించే మనస్సు కూడా నీకు లేదన్నారు. నీకు దమ్ము ధైర్యం ఉంటే ముగ్గురు మంత్రులు స్పందించి డి ఎం ఎఫ్ టి నిధులు ఎటు పోతున్నాయో జిల్లా ప్రజలకు చెప్పాలన్నారు. ఇంటి ముందు రోడ్డు వేసుకోవడం, ప్రజలకు చిన్నచితికా పనులు చేయడం కూడా చేతకాదన్నారు. 2026 నుండి ప్రతిపక్ష పాత్ర దద్దరిల్లిపోద్దని ఒక్క భద్రాద్రి జిల్లాలో డిజిటల్ క్యాంపెయిన్ చేస్తే ఉలిక్కిపడి దాడులు చేశారని ముందుంది ముసళ్ళ పండగ న్నారు. రెండు సంవత్సరాల్లో తట్టెడు మట్టికి దిక్కు లేని పరిస్థితని ప్రశ్నిస్తే దాడులు చేస్తున్నారన్నారు. పచ్చని రాష్ట్రాన్ని చక్కటి జిల్లాని రక్తసిక్తం చేస్తున్నారని ఇందులో భాగంగానే మణుగూరులో దాడి చేశారన్నారు. మీకు కాగితాలు ఉంటే చూపించాలని, అది నిజమైనవి అయితే నేనే అప్పగిస్తానన్నారు. చట్టం పరిధిలో ఏం చేయాలో వంద శాతం చేస్తానన్నారు. ఇప్పటికైనా దాడులు చేసే సంస్కృతిని మానుకోవాలన్నారు. ఈ విలేకరుల సమావేశంలో పోషం నరసింహారావు, కుంట లక్ష్మణ్, కుర్రి నాగేశ్వరరావు, సతీష్ రెడ్డి, ముత్యం బాబు, కృష్ణ, నుకారపు రమేష్, ఎడ్ల శ్రీనివాస్, అక్కి నరసింహారావు, జావీద్ పాష, బోశెట్టి రవి, గుర్రం సృజన్, యాదగిరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# చెర్వుమాదారం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రంను ప్రారంభించిన ఏఎంసి చైర్మన్ సీతారాములు

పాలేరు, నేలకొండపల్లి. నవంబర్ 03 ( నిజం చెపుతాం న్యూస్ )నేలకొండపల్లి మండలం చెర్వుమాదారం గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ను ప్రారంభించిన నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రైతులందరు కొనుగోలు కేంద్రాలను ఉపయోగించుకోవాలని కోరారు. మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహకారం తో రైతులు పండించిన పంటలను అమ్మటం కోసం ఇబ్బందులు పడకూడదని ప్రభుత్వం ద్వారా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ యర్రయ్య, ఏవో రాధా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు నెల్లూరి భద్రయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు కళ్లెం



కృష్ణారెడ్డి, మార్కెట్ డైరెక్టర్ సురేపల్లి రవి, వెంకటేశ్వర్లు, ఐకేపీ జిల్లా అధ్యక్షురాలు, ఐకేపీ సభ్యురాలు, ఏఈఓ , రైతులు తదితరులు పాల్గొన్నారు.

# తల్లగోరి పెట్టాల్సిన కొడుకే కన్నతల్లిని బల్లి తీసుకుండు

- మందుల బాబ,

తిరుమలాయపాలెం నవంబర్ 3 నిజం చెబుతాం న్యూస్,,ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం కాకరవాయి గ్రామంలో మందుల బాబ 50 భర్త చనిపోవడంతో, కొడుకుని ప్రేమతో పెంచడం వల్లనే ఇలా జరగటం, అంటున్న గ్రామస్తులు,ఆఖరి రోజుల్లో అండగా ఉండేటోడు తీసుకోరా తోడుగా, కన్న కొడుకు వంశాని తప్ప, మన బాగు చెడులు కూడా అతని మోసేవాడు, అలాంటి కొడుకు ఒకేసారిఒక సైకో లాగా ప్రవర్తిస్తున్నాడంటే దానికి కారణం తల్లిదండ్రులుకొమ్మ చిన్నప్పుడే ఉంచాలి కానీ, అది ముదిరి నాక,
ఉంచిన ప్రయోగం ఏం లేదు, అదే పిల్లల పట్ల తల్లిదండ్రులు కూడా చెద్దతో వారిని క్రమశిక్షణలో ఉంచితే అలాంటి పరిస్థితి రాదు కదా,
పింఛన్ డబ్బులు ఇవ్వట్లేదని, తల్లిని అతి దారుణంగా, గొడ్డలితో నరికిన కొడుకు, తను భార్య రెండు సంవత్సరాల క్రితం, అతనితో గొడవపడి, దూరంగా ఉండటంతో,
భార్య పిల్లలు దూరంగా ఉన్నారు అన్న కోపంతో చాలా బాధపడుతూ, తల్లిని ఎంతో బతిమలాడి నా భార్య నాకు తీసుకురా అని అనడంతో, తల్లి కొడుకుల మధ్య గర్జన ఎక్కువ కావడంతో, చుట్టుపక్కల ఉన్న వాళ్లు, రోజు వారి ఇంట్లో గొడవ కావడంతో, కొంచెం పట్టించుకోకుండా ఉండడంతో ఆమె కొడుకు చేతిలో బలయ్యింది, ఇది కాకరవాయి గ్రామంలో గందరగోళం రేపింది ,

# హైడ్రా రక్కసిని తరిమికొట్టండి

ఈ ఎన్నికలు కారుకు, బుల్డోజర్లకు మధ్య జరుగుతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామా రావు అన్నారు. పేదల ఇళ్లపైకి బుల్డోజర్లు పంపే ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. 'హైడ్రా అనే రాక్షసి పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం వేలాది పేదల ఇళ్లను కూల్చివేసింది. హైడ్రా బాధితుల కన్నీళ్లు చూస్తే ఎవరికైనా గుండె తరుక్కుపోతుం ది.

# బీఆర్ఎస్ ఆఫీసుపై దాడి





**- మణుగూరులో ఫర్నిచర్ను తగులబెట్టిన కాంగ్రెస్ శ్రేణులు**
**- తెలంగాణ భవన్ స్వాధీనం**
**- కాంగ్రెస్ కార్యాలయం 'ఇందిరమ్మ భవన్'గా ఫ్లెక్సీల ఏర్పాటు**
**- అడ్డుకున్న బీఆర్ఎస్ నేతలపై దాడి.. ఉద్రిక్తత**
**- మణుగూరులో 144 సెక్షన్ అమలు**
**- ఓటమి భయంతోనే దాడి**
**- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధిబీ మణుగూరు, నవంబర్ 3 ( నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో ఆదివారం రాజకీయ వేడి రాజుకుంది. మణుగూరులోని బీఆర్ ఎస్ కార్యాలయంపై కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు దాడికి దిగారు. ఫర్నిచర్కు నిప్పు పెట్టారు. కార్యాలయాన్ని స్వాధీనం చేసుకుని, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఇంది రమ్మ భవన్ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. దీంతో ఈ అంశం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీ యాంశంగా మారింది. కాంగ్రెస్పై ప్రజల్లో పెరుతున్న వ్యతిరేకత, బీఆర్ఎస్పై ఆదర ణను ఓర్వలేకే దాడికి పాల్పడ్డారని బీఆర్ ఎస్ నాయకులు ఆరోపిస్తున్నారు. ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతోనే కార్యాలయంపై దాడికి దిగారని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు, కార్యకర్తలు, నాయకులు ఆరోపించారు. కాంగ్రెస్ గూండాలే దాడి చేశారంటూ బీఆర్ఎస్ కార్యకర్తలు మండిప డ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం దాడుల విషసం స్కృతిని ప్రోత్సహిస్తుందని ధ్వజమెత్తారు. దీంతో డీఎస్పీ రవీందర్రెడ్డి ఆధ్వర్యంలో సబ్ డివిజన్ పోలీసులతో పాటు అదనపు బలగాలతో మోహరించారు.ఆదివారం ఉదయం వివిధ మండలాల నుంచి భారీ సంఖ్యలో మణుగూరుకు చేరు కున్న కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు ఒక్క సారిగా పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయ 0పై దాడికి పాల్పడ్డారు. కార్యాలయంలోని పర్నిచర్ను ధ్వంసంచేసి, జెండాలను చించి, ఫ్లెక్సీలపై పెట్రోల్ పోసి నిప్పుపెట్టారు. జై పాయం, జై రేవంత్ అంటూ కాంగ్రెస్ కార్య కర్తలు. బీఆర్ఎస్ పార్టీ ఆఫీసు స్వాదీనం చేసుకుని, పార్టీ జెండాలను ఎగరవేశారు. ఈ విషయం తెలిసి పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు సంఘటన స్థలానికి చేరుకునేందుకు ప్రయత్నించగా పోలీసులు చెదరగొట్టారు. దీంతో ఇరువర్గాల మధ్య తోపులాట జరిగింది. తెలంగాణ భవన్లో ఉన్న బీఆర్ఎస్ కార్యకర్తలను బయటికి గెంటి, అడొచ్చిన వారిపై పిడిగుద్దుల వర్షం కురిపించి, బయటకు పంపించారు. జై పాయం, జై రేవంత్, అంటూ కార్య కర్తల. నినాదాలతో ఆ ప్రాంతం మారుమోగింది. తెలంగాణ భవన్గా ఉన్న కార్యాలయాన్ని తిరిగి ఇందిరమ్మ కార్యాలయంగా స్వాధీనం చేసుకోవడంతో కాంగ్రెస్ శ్రేణులు ఆనందం వ్యక్తం చేశారు. పదేళ్ల బీఆర్ఎస్ కబ్జాకు తిర పడిందని కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేశారు. ఆనందాలతో బాణసంచా మోత లతో సంబురాలు జరుపుకున్నారు. కాంగ్రెస్ జెండాలను ఎగురవేసి ఇందిరమ్మ భవన్ గా ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. దాడి విషయం తెలుసుకున్న మణుగూరు డీఎస్పీ రవీందర్ రెడ్డి తన సిబ్బందితో కలిసి ఘటన స్థలానికి చేరుకున్నారు. పోలీస్ సిబ్బందితో కట్టుదిట్ట మైన భద్రతను ఏర్పాటు చేశారు. కార్యాల యం వద్ద ఉద్రిక్త పరిస్థితిని అడ్డుకునే ప్రయ త్నం చేసినా ఫలితం లేకుండా పోయింది. ఫైర్ ఇంజన్ ఘటన స్థలానికి చేరుకొని ఫర్ని చర్ మంటలను ఆ దుపు చేసింది.

**సుదీర్ఘకాలపు ఆగ్రహం!**

దాడి పిరికిపంద చర్య: రేగా కాంతారావు మణుగూరులో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ దాడి పిరికి పంద చర్య అని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు విమర్శించారు. తెలం గాణ భవన్ పై కాంగ్రెస్ గుండాల దాడిని తీవ్రంగా ఖండి స్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ డీఎన్ఏలోనే ద్వేషం, హింస, విధ్వంసం ఉన్నదని మండిప డ్డారు. ఖమ్మం జిల్లా మంత్రుల ప్రోద్భలంతోనే కాంగ్రెస్ గూండాలు: రెచ్చిపోతున్నారని విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల కష్టంతో నిర్మించుకున్న కార్యాలయాన్ని రేగా కాంతారావు కబ్జా చేశారని, ఎప్పటి నుంచో కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు ఆవేశంతో రగిలిపోతున్నారు. సమయం. కోసం చేసి చూసిన వారు కార్యాలయాన్ని స్వాధీనం చేసుకున్నారని తెలుస్తున్నది. ప్రజల మద్దతును జీర్ణించుకోలేని కాంగ్రెస్ నాయకులు.. జిల్లా మంత్రులు, స్థానిక కాంగ్రెస్ ఎమ్మెల్యే ప్రేరేపణతో దాడి చేశారని ఆరోపించారు. భౌతిక దాడులకు భయ పడేది లేదని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ కార్యకర్తలు సమ స్వయం పాటిం చాలని, భవిష్యత్ తమదేనని చెప్పారు. వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, ఎవరిని వదిలే ప్రసక్తే లేదని హెచ్చరించారు. దాడికి పాల్పడిన కాంగ్రెస్ మూకలపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

